ANDHRA JYOTHI Vijayawada Regd. NO. R 548

ఉదయం 122242

Telegrams: 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3.75	4.25
మూడు మాసాలకు	11.25	12.75
ఆరు మాసాలకు	22.50	25.50
సంవత్సరానికి	45.00	50.00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 7 :: సంచిక 191 | విజయవాడ, జనవరి 11, 1967 బుధవారం | 6 పేజీలు :: 12 పైసలు

నరాల జబ్బు: "స్వరాల" మందు

లండన్, జనవరి 10— నరాల జబ్బుతో బాధపడేవారికి "పరిగమపదనిస"ల వైద్యం బాగా పనిచేస్తుందని డాక్టర్ విలియం హెచ్. స్యూస్లాం అనే ఒక లండన్ డాక్టరు తెలియజేస్తున్నాడు. నరాల జబ్బులో బాధపడేవారు ఇతరులతో కలిసి సంగీతం వింటే, సత్ఫలితం చేకూరుతుందని ఈయన ఒక పత్రికలో వ్రాశాడు.

స్నేహపూరిత వాతావరణంలో విభేదాల పరిష్కారం

ఇండియా, పాక్‌ల ప్రగతికి శాంతియుత సహజీవనం అవసరమని ఇందిరా గాంధి ఉద్ఘాటన

శాస్త్రిజీ తన జీవితాన్ని దేశసేవకు అంకితంచేసిన 'మహామనిషి' అని జోహార్లు

తాష్కెంట్ ప్రకటనకు కట్టుబడి వుండగలమని హామీ

న్యూఢిల్లీ, జనవరి 10—

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య విభేదాలు శాంతియుతంగా, స్నేహపూరిత వాతావరణంలో పరిష్కరించుకొనడానికి పాకిస్తాన్ సహకరించాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు విజ్ఞప్తిచేశారు.

అంతర్జాతీయ విభేదాలను శాంతియుతమైన పద్ధతుల ద్వారా పరిష్కరించుకొనాలన్న విధానానికి ఇండియా కట్టుబడివుండగలదని పునరుద్ఘాటించారు.

శాంతియుతంగా జీవించగలిగినవారే ఉభయ దేశాల పొరుగువంతంగా వర్ధిల్లగలరని ఆమె అన్నారు.

ఇండియా, పాకిస్తాన్ మధ్య తాష్కెంట్ ఒప్పందం ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో ప్రజలనుద్దేశించి రేడియోలో ప్రసంగిస్తూ గతంలో తిరగబోడానికి వీలులేని సంక్షుభిత పరిస్థితుల్లో ఇండియా, పాకిస్తాన్ ప్రజలు తమ శక్తులను తిరిగి దిద్దుకొనడానికి ఉభయుల మధ్య సహకారం అవసరమని ఆమె అన్నారు.

రెండు దేశాలమధ్య పెక్కు సారూప్యాలు కలవని ప్రధాని ఇందిర ఉద్ఘాటించారు. "మన ప్రజల జీవన పరిస్థితులు మెరుగు పరచడం మన ప్రధాన లక్ష్యం" అని అన్నారు.

"మన మధ్య విభేదాలు శాంతియుతంగా రెండు దేశాలు ఇష్టపడుతున్నది. అభివృద్ధికి అనుకూలంగావున్నవి. ఉభయులం స్నేహంగా జీవించవచ్చుననుకోవడమే పురోభివృద్ధి సాధించగలము" అని శ్రీమతి ఇందిరా గాంధి స్పష్టంచేశారు.

"శాస్త్రిజీ-తాష్కెంట్" అన్న అంశంపై ప్రసంగిస్తూ, మృతిచెందడానికి ముందు శాస్త్రి శాయూర్‌ఖాన్‌తో కలసి సంతకాలు చేసిన తాష్కెంట్ ఒప్పందం ఉభయ దేశాల మధ్య విభేదాలు శాంతియుతంగా పరిష్కరించుకొనాలన్న మన లక్ష్యాన్ని పునరుద్ఘాటించడమే" అని పేర్కొన్నారు.

ప్రధానిప్రసంగం పూర్తిపాఠం

"నేనిప్పుడు ఏకాదశ సూత్రం పోలియెట్ యూనియన్ కృషివల్ల తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. అదే మన ఏకైక మార్గమని ఆనాటికర్థమైంది. ఆ తర్వాత అనుభవమవుతూ వస్తోంది. విషాద సారంలో మునిగి వెళ్ళిపోయారు. తాష్కెంట్ ఒప్పందం అందించే

(మిగతా 4వ పేజీలో)

శ్రీ లాల్ బహదూర్ ప్రథమ వర్ధంతి నేడే

"కృష్ణమీనన్ ఓటమి తథ్యం"

పాటిల్ అభిప్రాయం

బొంబాయి, జనవరి 10 — మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ బాసన్న ఎన్నికలలో ఓడిపోగలరని రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు కడపటి సారాన్ని వెలిబుచ్చారు.

పత్రికా గోష్ఠిలో ఆయన ప్రసంగిస్తూ మీనన్ ఓడిపోగలరనడంలో తన కెట్టి సందేహం లేదన్నారు.

మీనన్ కాంగ్రెసు వాది కారని ఆయన చెబుతూ కాంగ్రెసు విదాంతాల పట్ల విశ్వాసం గల వారంతా మీనన్‌కు వ్యతిరేకంగా పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బాల్దేశ్వకు ఓటు చేయాలన్నారు.

అణుశక్తి సంస్థ విభాగం తరలింపు సమస్య

బ్రాంబేలోని అణుశక్తి సంస్థ విభాగాన్ని హైదరాబాద్‌కు తరలించాలన్న ప్రతిపాదనను గురించి పాటిల్ ప్రస్తావిస్తూ ఈ విషయాన్ని కూడ మంత్రివర్గ సమావేశంలో ప్రస్తావించగలమన్నారు.

ఈ సమస్యపై ఆందోళన చెందవలసిన అవసరంలేదని ఆయన అన్నారు.

పెక్కు రైతు ప్రదర్శనలు నందించిన నందుకు వ్యక్తిగత లాల్‌బహదూర్‌శాస్త్రిపట్ల మీకు గౌరవమున్నదనే ఎ దుపల్ల జీవితమూ చేయలేదని అడగా పాటిల్ సమాధానమిస్తూ ఈ రైతు ప్రదర్శనలు విప్లవాత్మక చర్యలు స్వేచ్ఛా వాతావరణంలో పరిష్కరించుకొనవలసినదిగా ఇరుగుపొరుగు దేశాలకు తాను తన కోరికను తెలియజేయడం అనికే మన్నారు.

లోగడ కంటె ఇప్పుడు ప్రదర్శనలు సంఖ్యతగ్గిందన్నారు.

"రాష్ట్రకాంగ్రెసులో చీలికలు త్వరలో సమసిపోగలవు"

లోగడకంటె పరిస్థితి మెరుగుపడినదని నల్గొండలో శ్రీ మురార్జీ దేశాయి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) నల్గొండ, జనవరి 10—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులో చీలికలు కలవని అంగీకరిస్తూ, అవి త్వరలో సమసిపోగలవని శ్రీ మురార్జీ దేశాయి చెప్పారు.

ఆంధ్రలో పరిస్థితి లోగడకంటె ప్రస్తుతం మెరుగుగా వున్నదని ఆయన ఒక ఇంటర్వ్యూలో పత్రికల వారితో చెప్పారు.

మాజీ ఆర్థికమంత్రి శ్రీ దేశాయి కమ్యూనిస్టుయేతర కేంద్ర ప్రభుత్వ కక్షుండడంలోనూ ఎన్నికల పర్యటన జరుపుతున్నారు.

ఆదివారం 12 గంటలలో 4 జిల్లాలు పర్యటించి నల్గొండ పెద్ద బహిరంగ సభలో ప్రసంగించారు.

పార్టీలో ఎన్నికలు వుండాలని శ్రీ మురార్జీ అన్నారు అయితే ఎన్నికలు పార్టీలో చీలికకు దారితీయరాదని ఆయన అన్నారు. పక్షంగా ఎన్నికలు జరగగా పక్షంలో పార్టీలో సహకారం చీలికకు దారితీయగలదని ఆయన అన్నారు.

జనరల్ కౌల్ ఆరోపణలు: మురార్జీ తిరస్కృతి

లెఫ్టినెంట్ జనరల్ కౌల్ తన గ్రంథంలో నేనిచ్చిన ఆధారాలను శ్రీ మురార్జీ గ్రహించకపోవడం ఎప్పుడు జరిగిందో తాను గ్రహించలేదు అయన అన్నారు.

కడుకోసం రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి తప్పించి ఎట్టి ఆధారపడకుండా జాతి విరోధులే వి శ్రీ మురార్జీ చెప్పారు. శ్రీ మీనన్ రక్షణ మంత్రిత్వ శాఖను నడించిన ప్రధాన పాదపద్మాలు మూడు గా ప్రధాన కర్తలు శ్రీయుతులని చెప్పారని కూడా శ్రీ మురార్జీ చెప్పారు.

491 ఎకరాగల "పెల్లికాని గాత" ఆక్రమించుగల గడ్డకాలో, పీపాలో చెట్టాలో జరిగిన పోరాటం ఇండియా పొడిగిన ఆయాశాల సర్కీయ జవహర్‌లాల్, శ్రీ కృష్ణ మీనన్, శ్రీ మురార్జీ దేశాయి సమాధానం చెప్పగలరని ఆయన అన్నారు.

శ్రీ కౌల్ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి, నేనెవరి పైనైనా శ్రీ దేశాయి అన్నారు.

మావో, లిన్‌పియావో ఉనికి వార్తలు

రహస్యంగా ఉంచుకున్నట్టు వార్త

హాంగ్‌కాంగ్, జనవరి 10— చైనా కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ మావోసే టుంగ్ తరచుగా వారసుడనబడిన రక్షణ మంత్రి లిన్ పియావో ఎక్కడ వున్నది వారి కార్యక్రమాల గురించిన వార్తలు బయటికి పొక్కకుండా రహస్యంగా వుంచుతున్నారు.

పీకింగ్ వీధులలో కర్రలూ రెడ్‌గార్డుల పోస్టర్ల క్రితం నెలవీడు చైనా కరదాపిని నదల మరోదోపిడి వెళ్ళిపోయారని తెలుస్తున్నాయి.

విప్లవ పాంథ్రిక సమీపంలో గల హాంగ్ చోకు వచ్చినట్టు వార్తలు తగలస్తున్నాయి.

న్యూఢిల్లీ జనవరి 10— జవహర్‌లాల్ నెహ్రూ లేకపోవడం, ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా వుండడం వల్ల ఎన్నికలలో కాంగ్రెసు ఎక్కువగానే పెద్ద అవరోధాలని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ తెలిపారు.

అయితే ఏ పరిస్థితుల్లోనూ పెక్కు శాస్త్రిలోను, కేంద్రంలోను కాంగ్రెసు తన ఆధిక్యాన్ని నిలబెట్టుకొనగలదన్న విశ్వాసం ఆయన వ్యక్తం చేశారు.

వ్యవసాయ పరిశ్రమల స్థాపనకు స్థలాలన్నిక

త్వరలో విదేశ నిపుణులు వివిధ ప్రాంతాలలో పర్యటించనున్నట్టు శ్రీ సంజీవయ్య ప్రకటన

హైదరాబాద్, జనవరి 10—

వ్యవసాయ రంగంలో అధికోత్పత్తికి పత్యరం పాదించే దృష్టితో నెలకొల్పనున్న వ్యవసాయ పరిశ్రమలను స్థాపించడానికి అనువైన ప్రదేశాలను సూచించడానికి విదేశీ నిపుణులు త్వరలో మన దేశం రానున్నారని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

వ్యవసాయంతో సంబంధం వున్న పరిశ్రమలకు సహకారాలు లేక దెబ్బతిన్నదని పేర్కొన్నారు.

వరణాసి పూర్వరాయణ విశ్వవిద్యాలయ పరిశ్రమలో ఉత్పత్తి గత సంవత్సరాలలో అరింతలు పెరిగినదని, 1962 సంవత్సరంలో రు 171 లక్షల విలువచేసే వస్తువులు ఈ పరిశ్రమలో ఉత్పత్తి చేయగా, 1965 సంవత్సరంలో రు. 1,260 లక్షల విలువచేసే 30 శాతం శ్రీ సంజీవయ్య, దేశంలో ఉత్పత్తి అయిన పప్పులు పదార్థాలను ఈ పరిశ్రమ ఉత్పత్తి చేసిందని ఆయన పేర్కొన్నారు.

ఎగుమతుల ద్వారా ఈ పరిశ్రమ దాదాపు కోటి రూపాయలను ఆర్జిస్తున్నదని, ఎనిమిది కోట్ల రూపాయల మేరకు రక్షణ సిబ్బంది అవసరాలను తీరుస్తున్నదని ఆయన చెప్పారు. చతుర్థ ప్రణాళికలో ఈ పరిశ్రమల రంగానికి 140 నేల ఉన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

క్యాపింగ్ పరిశ్రమ గత నీడాది ఎదుర్కొన్న కష్టాలను కొరతను గురించి ప్రస్తావించి, "ఓపెన్ టాప్ పాలిక్యాన్స్ పరిశ్రమను ప్రభుత్వం ఇప్పుడు ప్రాధాన్యతల జాబితాలో నిర్మించిందని శ్రీ సంజీవయ్య ఆశించారు. కమ్మర్షియల్ ఫ్రాక్షనేటర్స్ ఉత్పత్తికి ఊరంగా లైసెన్సులు ఇవ్వడం జరిగిందని. ఈ అంశాలు మన తక్షణ సమస్యను తీర్చినప్పటికి మరొక ప్రత్యామ్నాయ ప్యాకేజింగ్ పద్ధతిని ఈ పరిశ్రమ కనుగొనడం మంచిదని ఆయన సూచన చెప్పారు.

సాధ్యమైనంతవరకు టిన్ ప్లేట్ల దిగుమతికి ప్రభుత్వం కృషిచేయగలదని ఆయన హామీ ఇచ్చారు.

ఈ నెల 27 28 తేదీలలో జైపూర్‌లో అఖిల భారత వైశ్యవివాహమార్యాధర్మం క్రింద వైశ్యుల వివాహాల తరగతి వివాహాల కర జరుగుతుంది.

పీకింగ్ సమీపంలో 170 మంది సజీవసమాధి

రెడ్ గార్డుల కిరాతక కృత్యం

ప్రజలలో భయోత్పాతం కలిగించడానికి పెద్దపెట్టున ప్రయత్నాలు జరుగుతున్నవట

అంతర్యుద్ధానికి దారితీసే విధంగా పెక్కుచోట్ల సంఘర్షణలు

బెర్లిన్, జనవరి 10—

పీకింగ్ సమీపంలోని ఒక వ్యవసాయ క్షేత్రంలో 170 మందికి పైగా పశువు మారణ చేయబడినట్టు చైనా రాజధానిలో రెడ్ గార్డులు అంటించిన పోస్టర్లద్వారా వెల్లడి అయిందని యుగోస్లావ్ అధికార వార్తా సంస్థ "తాన్‌జుగ్" విలేకరి తెలిపాడు.

మావో సే టుంగ్ ప్రారంభించిన సాంస్కృతిక విప్లవాన్ని జనవరిలో వారు వ్యతిరేకిస్తున్న వారిపట్ల జరుగుతున్న తీర్పుల రక్తపాతాన్ని పృచ్ఛిస్తున్నాయని యుగోస్లావ్ వార్తాసంస్థ "తన్‌జుగ్" విలేకరి తెలియజేస్తున్నాడు.

పీకింగ్ నెలరోలో రెడ్‌గార్డుల అంటించిన పోస్టర్లలో మావోకింగ్‌లో జరిగిన అంతర్ తర్జనలు రక్తపాతాన్ని పృచ్ఛించినవి ఇర్రిష్టులే చుంగ్‌కింగ్, ఏయన్‌లో జరిగినవని ఆయన తెలిపారు.

మావో ప్రత్యర్థి కన్గాంగ్ భయపెట్టడానికి రెడ్‌గార్డులు తమ ఎత్తుగడలను హెచ్చిస్తున్నారు.

చైనాలో అంతర్యుద్ధ సూచనలు

టోక్యో, జనవరి 10— చైనాలోని పెక్కు ప్రదేశాలనుండి అందుతున్న వార్తలు మావో శత్రువులు, వ్యతిరేకులు తమ తమ తీవ్ర పోరాటానికి దారితీస్తున్నాయని పెద్దఎత్తున అంతర్యుద్ధానికి దారితీయవచ్చునని ఇక్కడి కొందరు పరిశీలకులు భావిస్తున్నారు.

పీకింగ్‌లోని ప్రజా దైనిక జీవితం గందరగోళమైనట్టు తోచుతున్నదని వార్తాప్రాంతాలకు కథనం వచ్చింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, ఇంధనాలు లభించకపోవడం, రైతులు రెడ్‌గార్డులను బోనాలు జరుగుతున్నట్టు వార్తలు.

అధిక ప్రచారంతో అసాహసించిన వ్యతిరేకులు చెకియాంగ్ రాష్ట్రం కోస్తాగా గల షుహాన్‌లోని నాల్గు కమ్యూనిస్టు చెందిన దాదాపు అరువేల రైతులు టి పూయిలో జరిగిన విప్లవ ప్రజా పదప్పుపై దాడి చేశారని తెలియజేస్తున్నారు.

పెకింగ్‌లో అంటించిన పోస్టర్లపై జాతీయ రక్షణ వ్యవస్థ క్షీణస్థాయికి చేరిందనే హెచ్చరికలు కనబడుతున్నాయి, చూషన్ తీవి తర్వాత పార్టీ కమిటి ప్రథమ కార్యదర్శి ఒక ప్రకటనలో ఈ అభిప్రాయాన్ని వ్యక్తపరచారు.

విప్లవ ప్రజా పదప్పుపై రైతులు జరిపిన దాడిలో పశువులు గాయపడినట్టు, ఇద్దరు మరణించినట్టు వున్నారు ఈ పదప్పుపై రైతులు దాడి అయినే వీర్పాలు చేశారు. ఇంకా తూర్పులో తర్జనలు జరుగుతూనే వున్నాయని తెలుస్తున్నది.

చైనాలో అంతర్యుద్ధ సమీప పరిస్థితుల వల్ల పారిశ్రామిక ఉత్పత్తి దెబ్బతింటున్నదని మైనిచింగ్ పత్రిక విలేకరి వ్రాస్తున్నాడు

పీకింగ్‌కు ప్రజా వలస

యోమిరి కొంటబొనికి విలేకరి పీకింగ్ నుంచి మావో వ్యతిరేక నాయకుడు టాన్‌చు అయుయాలను పాన్‌సింగ్‌ను స్థానిక పదవులు తప్పించినట్టు తెలుపుతున్నాడు, పీకింగ్‌లో ఉన్నదని ఇక్కడకూడా వివిధ రంగాలలో ఉత్పత్తి దెబ్బతిన్నదని మరొక వార్త తెల్పుతున్నది.

(మిగతా 4 వ పేజీలో)

శ్రీ వెంగళరావు రిట్ దరఖాస్తు

విచారణకు హైకోర్టు అంగీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10— శాస్త్రి మంత్రివర్గం యక్ష రాజీనామా పదవికి అర్హతలు శ్రీ జానగం వెంగళరావు పదవీకాలాన్ని రద్దుచేస్తూ శాస్త్రి సమర్థనం ఈ నెల ఆరవ తేదీన జారీ చేసిన ఉత్తర్వులపై ఆయన పెట్టుకున్న రిట్ పిటిషన్ విచారణకు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎం.సత్యనారాయణ అంగీకరించారు. ప్రభుత్వ ఉత్తర్వు అమలును తాత్కాలికంగా రద్దు చేశారు.

శాస్త్రి ప్రభుత్వం శ్రీ వెంగళరావు పదవీకాలాన్ని డిసెంబర్ 1967 వరకు పొడిగిస్తూ గత డిసెంబర్ 31 న తాను చేసిన ఉత్తర్వును అమలుకు ఈ నెల ఆరవ తేదీన జారీచేసిన ఉత్తర్వు ద్వారా అనర్హుడని.

దీనిపై శ్రీ వెంగళరావు ప్రభుత్వం ఆరవ తేదీన చేసిన ఉత్తర్వు రాజకీయ ఉద్దేశంతో చేసినదని అంగీకరించడం వల్ల అది చట్టవిరుద్ధమైనదని రిట్ పిటిషన్ పెట్టుకున్నారు.

ఆయన తరపున శ్రీ కె. జగన్నాథరావు అడ్వొకేట్ వాదించనున్నారు.

వియత్నామ్‌లో అమెరికా సైనికులు

4 లక్షల 73 వేలకు పెరుగుదల

వాషింగ్టన్, జనవరి 10 — కొరియా యుద్ధంలో తన్ని వియత్నాం యుద్ధంలో అమెరికా సైనికులు ఎక్కువ మంది పాల్గొంటున్నారు.

దక్షిణ వియత్నాంలో ఇప్పుడు 473 వేల అమెరికన్ సైనికులున్నారు లేక దక్షిణ వియత్నాం బలాలకు అండగానో పని చేస్తున్నారు.

వీళ్ళలో శాస్త్రిపతి పరిపాలనకు వ్యతిరేకత పెంచాలని శాస్త్రి మూనివర్సిటి, కళాశాల విద్యార్థులు పదమ్ము కోరింది.

చైనాలో ఘర్షణలు

తిరుగుబాటుకు నాది అని ఫార్మోజా వర్గాల భావన

తైపె, జనవరి 10—చైనా కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ మావోసేటుంగ్ అనుకూల ప్రతికూల వర్గాలమధ్య ఉద్భవించిన ఘర్షణలు ముమ్మరంగా పెద్దపెట్టున అంతర్యుద్ధానికి దారి తీస్తాయని అనే పరిస్థితులు కనిపిస్తున్నాయని చైనా పరిశీలకులు భావిస్తున్నారు. చైనా పరిశీలకులు కమ్యూనిస్టు పాలనలో అణచబడిన ప్రజలు తిరుగుబాటుకు ఆయత్తమవుతున్నారని నానకింగ్‌లో జరిగిన ఇటువంటి సంఘటనలు రూపొందిస్తున్నాయని ప్రెసిడెంట్ చాంగ్ కైషేక్ సీనియర్ సలహాదారు వ్యాఖ్యానిస్తున్నారు.

విడుదలైన వర్తమానాలలో గడచిన కొన్ని దినాలుగా తర్జనలు జరిగాయి. మంగళ, బుధవారాలలో 5 మంది చనిపోయారు. 1000 మంది గాయపడినారు. నానకింగ్ తర్జనలకు కనీసం చాలా మంది ప్రజలు పీకింగ్ వలన వచ్చివేస్తున్నారని తూర్పు తెలుస్తున్నది ఇప్పటికి ఈ అంతర్ యుద్ధాలు కల్గిన నానకింగ్‌కు చాలా నష్టం కలుగుతుంది. పరిస్థితి ప్రదేశాలలోను ఇదే స్థితి ఉన్నది.

షాంఘైలో పరిస్థితి నానకింగుకు వలెనే ఉన్నదని ఇక్కడకూడా వివిధ రంగాలలో ఉత్పత్తి దెబ్బతిన్నదని మరొక వార్త తెల్పుతున్నది.

చైనాలో కొత్త కార్మిక సంఘం అవతరణ

కార్మిక విప్లవ విధానాన్ని ఉద్ధరించడానికి

టోకియో, జనవరి 10— కార్మిక విప్లవ విధానాన్ని కొనసాగించడానికి చైనా కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ మావో సేటుంగ్ ప్రత్యక్ష నాయకత్వంలో కొత్త కార్మికసంఘ ఒకటి ఏర్పడబడింది.

గత డిసెంబర్ 27 న శేడీన మూసివేతకు ఉత్తర్వు చేయబడినట్టు ఇక్కడి చైనా ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ స్థానంలో అఖిల చైనా విప్లవ కార్మికుల సంఘాన్ని ఏర్పాటు చేశారు.

విజయవాడ రోటరీ క్లబ్
పిల్లల పార్కు, అడిటోరియం, గాంధీనగరం
సహాయార్థము
జనవరి 11, 1967 బుధవారం రాత్రి గం. 9-45 లకు
విజయవాడ — అలంకార్ థియేటరులో
ఏ. వి. ఎమ్. వారి
భక్తప్రహ్లాద
(టెక్నిమాన్ కలర్)
రేట్లు :— రు 10.00, 5.00, 2.50
వచ్చిన పూర్తి ఆదాయమును పిల్లల పార్కు, అడిటోరియం నిర్మించబడును.
ఏ. వి. ఎమ్. ప్రొడక్షన్స్,
నవయుగ ఫిలింస్
వారి అభినందనలతో .....
టిక్కట్లు — విజయవాడ — అలంకార్ థియేటర్ వద్ద
ఉదయం 9 గంటలనుండి అమ్మబడును.

1967 జనవరి 11 బుధవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
పుష్య శుద్ధ పాడ్యమి
పాడ్యమి: రా॥ 11.16 ఉత్తరాషాఢ రా॥ 12.33
వర్జం: ఉ॥ 7.53 నుండి 9.35 వరకు
,, రా॥ 4.49 ,, 6.29 ,,

1967 జనవరి 12 గురువారం
శ్రీ పరాభవనామ సంవత్సర
పుష్య శుద్ధ విదియ
దినము: రా॥ 12.07 శ్రవణం: రా॥ 1.59
వర్జం: రా॥ 6.13 నుండి

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

తుంగభద్ర ఎగువ కాల్వ

ఆంధ్ర, మైసూరు వంటి ఇరుగు పొరుగు రాష్ట్రాల మధ్య వుండవలసిన పరస్పర సహకారానికి ప్రత్యక్ష నిదర్శనం తుంగభద్ర ప్రాజెక్టు. దానిలో ఒక ముఖ్య భాగమైన ఎగువ కాల్వలో ప్రథమదశ పూర్తికావడం, మొన్న దానికి ప్రధాని ఇందిరా గాంధీ ప్రారంభోత్సవం జరపడం ఉభయ రాష్ట్రాల ప్రజలకు హర్షకారణం.

రాయలసీమ జిల్లాలు తరచుగా అనావృష్టికి, దుర్భిక్షానికి లోనవుతున్నాయి. వర్షాధారంతో, చిన్న చిన్న నీటివనరులతో సేద్యం సాగుతున్నది మరి అట్టి ప్రాంతానికి తుంగభద్ర ఎగువ కాల్వవంటి భారీ నీటి సదుపాయం వరప్రసాదమే కాదా?

ఎగువ కాల్వపని రెండు దశలలో జరగుతున్నది. ఇప్పటికే పూర్తి అయింది మొదటి దశ. దీనికి 18 కోట్లు ఖర్చు అయింది. రెండవ దశలో కాల్వను వెడల్పుచేసి మరింతగా నీరు సరఫరాచేయడానికి మరొక తొమ్మిదికోట్లు ఖర్చు కానున్నది. ఇది చాలా భారీ మొత్తమే గాని, రెండు దశలలోనుకలిపి బళ్ళారి, అనంతపురం, కడప జిల్లాలలో మొత్తం నాలుగున్నర లక్షల ఎకరాలకు నీటి సదుపాయం సమకూడ బోతున్నందున ఈ ధనం సద్వినియోగమే అవుతున్నది.

ఇప్పటికే పూర్తిఅయిన మొదటి దశ నుంచి కూడా మనకు సత్వర ప్రయోజనాలు సిద్ధించనుండడం సంతోషకరం. మొదటి దశలో 2000 క్యూసెక్కుల నీరు ప్రవహించి మైసూరులో ఒక లక్ష ఎకరాలకు, ఆంధ్రప్రదేశ్‌లో మరొక లక్ష ఎకరాలకు సాగు సౌకర్యం కలుగుతుంది, రెండవదశ కూడా పూర్తి అయిన తర్వాత మొత్తం నాలుగువేల క్యూసెక్కులకు పైగా నీరు ప్రవహిస్తూ, ఆంధ్రకు 2,300 క్యూసెక్కుల నీరు, మైసూరుకు 1,85 క్యూసెక్కుల నీరు అందిస్తాయి. ఆంధ్ర ప్రాంతంలో రెండున్నర లక్షల ఎకరాలకు నీరు అందిస్తుంది.

ఇక్కడ చూడవలసింది ఏ రాష్ట్రానికి ఈ ప్రాజెక్టు ఎక్కువ ప్రయోజనకర మనేది కాదు. నిజానికి, ఎగువకాల్వవల్ల ప్రయోజనం పొందే జిల్లాలన్నీ ఒకప్పుడు ఒకరాష్ట్రంలోనివే ఈ జిల్లాలు ఎదుర్కొంటున్న దుర్భిక్ష సమస్యనే ఎదుర్కొంటున్న మరికొన్ని జిల్లాలు ఉభయ రాష్ట్రాలలోను అనుకునున్నాయి. వీటిని ఒకే భూఖండంగా పరిగణించి వాటి సమస్యను పరిష్కరించడానికి ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా ప్రయత్నించాలి ఇందుకు కేంద్ర ప్రభుత్వం కూడా శ్రద్ధవహించి ఆర్థిక, సాంకేతిక సహాయం చేయవలసివుంది.

ఎగువ దిగువ నీలలగురించా, రెండు చిన్న నదులమీదుగా, ఒకచోట ఒక సొరంగంకూడా నిర్మించి తీసుకుపోవలసి వచ్చిన తుంగభద్ర ఎగువకాల్వ వంటి కష్టతరమైన నిర్మాణాన్ని విజయవంతంగా సాధించిన మన ఇంజనీర్ల కౌశలాన్ని, కార్మికుల సహనాన్ని కూడా ఈ సందర్భంలో ప్రశంసించాలి.

చైనాలో అంతఃకలహాలు

చైనా రాజధాని పీకింగ్‌లోనేకాదు, షాంఘై, కాన్‌కింగ్ మొదలైన ముఖ్యనగరాలలో, ఇంకా చైనాలో పెక్కుచోట్ల ఇటీవల దారుణమైన సంఘర్షణలు ప్రజ్వరిల్లుతున్నాయి. రెడ్‌గార్డుల "సాంస్కృతిక విప్లవం" పేరుతో జరిగిన ప్రతిష్ఠ, జరిగిన ఒక పెనుభూతం ఇప్పుడు మొత్తం చైనానే కబళించడానికి చూస్తున్నట్టు కనబడుతున్నది.

ఇప్పటివరకు మావో వర్గానికి, అతని ప్రత్యర్థి వర్గానికి మధ్య జరుగుతున్న సంఘర్షణలు ఎన్నివేల మందిని బలిగొన్నాయో, ఎందరు క్షతగాత్రులు, చిత్రవధలకు గురి అయినారో, ఎందరు ఉన్నతాధికారులు, విప్లవం నాటి అగ్రనాయకులు పదచ్యుతులైనారో తెలియదు. అంతేకాదు, ఇప్పటివరకు ఈ ఘర్షణలు అతఃకలహాల స్థాయిలోనే వున్నాయి. ఇప్పుడు వాటి తీవ్రతను బట్టి అవి అంతర్యుద్ధానికి కూడా దారితీసే విధంగా కనబడుతున్నట్టు వార్తలు వస్తున్నాయి.

సాంస్కృతిక విప్లవం పేరు సాధారణమైన చారిత్రకుని తోపింపజేసే పేరుతో మావో, అతని సమర్థిస్తున్న రక్షణ మంత్రి లిన్ పియావో ఒక ఉద్యమాన్ని దేశం మీదికి వదిలినా, దాని అంతరార్థం ఏమైనదీ ఇప్పుడిప్పుడే వెల్లడి అవుతున్నది. రెడ్‌గార్డులని పేరుపెట్టుకున్న విద్యార్థులు, యువకులు ఉన్నట్టుండి వేలాదిగా దేశంమీదపడి, మావో సిద్ధాంతాలకు విపరీతంగా, వక్రీకరించి ప్రచారం చేయడానికి కారణం ఏమైనదీ ఇప్పుడు ఊహించడానికి వీలవుతున్నది.

చైనా కమ్యూనిస్టు అగ్రనేతలలో కొందరినే ముసలం పుట్టింది. ఆర్థిక విధానాలలోనో, రాజకీయ విధానాలలోనో, మరి దేనిలోనో ఎక్కడ, ఎందుకు పుట్టిందో తెలియకపోయినా ఈ విషయం మాత్రం స్పష్టమే.

మరొకటి కూడా ఈ సందర్భంలో స్పష్టమైంది. మావో చైనా ప్రజలకు ఆరాధనీయుడుగా ఏకైక నాయకుడుగా ఇంతవరకు జరిగిన ప్రచారం కూడా బూటకమే అయిన అనుయాయులకు, ఇతరులకు పెద్దఎత్తున జరుగుతున్న సంఘర్షణలే ఇందుకు నిదర్శనం వీటిఫలితంగా మావో వర్గం నెగ్గుతుందో, లేదా లియుషావ్ చీ వర్గం గెలుస్తుందో చెప్పలేము. ఏమైనా, చైనా ప్రజలు అతి త్వరలో ఇరవై యేళ్ళ కిందటి అంతర్యుద్ధాన్ని మించిన బీభత్సాన్ని అనుభవించబోతున్నారనే చెప్పకోవచ్చు.

చైనాలో జరుగుతున్న సంఘటనలు దాని రాజకీయ విధానాలలో, ముఖ్యంగా విదేశాంగ నీతిలో, ఎట్టి మార్పులు కలుగజేస్తాయో తెలియడంలేదు. ఇతర దేశాలపై దురాక్రమణ రూపంలో ఈ మార్పులు వ్యక్తమవుతాయా? సోవియెట్ యూనియన్ ఈ విధంగా జరగవచ్చుననే కలవరపడుతున్నట్టు తోస్తుంది. చైనా సరిహద్దులకు రష్యా తన సైనిక దళాలను కొత్తగా తరలించినట్టు వచ్చిన వార్తలు ఇందుకు నిదర్శనం. ఇదే నిజమైతే, ఇండియా సయితం ఎట్టి అవాంతరానికైనా సంసిద్ధంగా వుండవలసిందే.

బహుభాషా పరిచయం

ఎన్నికలు దగ్గర పడుతున్నకొద్దీ మన నాయకులు కొన్ని ఛలోక్తులు, చమత్కారాలు నేర్చుకుంటారు. బహిరంగ సభలలో మాట్లాడాలికదా? అస్థమానం ఒకేరకం పరిశిష్టు మాటలు వాడితే ఏమి బాగుంటుంది?

వేర్వేరు ప్రాంతాలలో ఉపన్యాసాలివ్వవలసి వస్తుంది కనుక, అక్కడి భాషలకు చెందిన కొన్ని మాటలు నేర్చుకుంటారు. కాని, అది బహుభాషా పరిచయంగా చెల్లుతుందా?

ప్రధాని ఇందిరాగాంధి బళ్ళారి సభలో మొన్న మాట్లాడుతూ, మైసూరు ముఖ్యమంత్రిని "నిజలింగప్ప నవారే" అని, ఆంధ్ర ముఖ్య మంత్రిని "బ్రహ్మానందరెడ్డిగారూ" అని సంబోధించారు. ఇది కన్నడ, తెలుగు ప్రజలను సహజంగానే సంతోషపెట్టి వుంటుంది.

లార్డ్ మౌంట్ బాటెన్ ఒకసారి మద్రాసు వచ్చినప్పుడు కొన్ని తమిళ వాక్యాలు ఇంగ్లీషులో వ్రాయించుకుని, పట్టి పట్టి పలుకుతూ, ఒక సభలో ఉపన్యాసం ప్రారంభించే సరికి తమిళులు ఉప్పొంగిపోయారు. మరొకసారి ప్రెసిడెంట్ టిటో ఇలాగే చేశారు. క్రుశ్చేవ్, బుల్గానిన్‌లు ఇండియా వచ్చినప్పుడు "నమస్తే" అనడం నేర్చుకున్నారు. ఇవన్నీ ప్రజలను అలరించడం కోసమే. వాటి అవసరం తీరిపోగానే వారు మరచిపోయి వుంటారు కూడా.

ఎన్నికలైపోయిన ఆరు నెలల తర్వాత, ఏది ఏ భాషా పదమో మరచిపోయి, శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ బ్రహ్మానందరెడ్డిని "బ్రహ్మానందరెడ్డి నవారే" అని, శ్రీ నిజలింగప్పను "నిజలింగప్పగారూ!" అని సంబోధించినా ఆశ్చర్యపడనక్కరలేదు.

శ్రీ లాల్ బహదూర్ — ఆయన విశిష్టవ్యక్తిత్వం

జీవితపు తొలివాకిట దశలో అంత ప్రాముఖ్యతకి నోచుకోక లాల్‌బహదూర్ కాలగర్భపు అంచుల మరచిపోయేవుండేవారు. పేద కుటుంబ నేపథ్యం, జీవితం, పొడుపరితనం, స్వాతంత్ర్యోద్యమంలో ప్రవేశం, నుంచి కార్యక్షేత్రం వారి జీవితపు పరిస్థితులు మన దేశపు అహింసాయుతమైనదిగా పాంతం తో పోరాటంలో దేశం లోని భిన్నత్వం, సిద్ధాంతాలు, వ్యక్తిత్వాలు, విభిన్న కార్యక్రమాలు, నేతలు, సామాన్యులు పాల్గొన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో పోరాటమే ఆయన కుటుంబే అయిన కన్నుకలిగి, విశ్రమించని పోరాటం

శ్రీ
సాదిక్ అలీ
ఏ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి

సేవకులకు కొరత లేదని స్పష్టపడుతుంది. ప్రాణత్యాగం చేయడానికైనా అనాటి స్వాతంత్ర్య యోధులు సిద్ధమైనారు. కష్టాలకు ఓర్చలేనివారికి ఒకరేగాని, తెలిసింది

ఆయనకు ప్రత్యేకమైన ఆవకాశాలు లేకపోయినప్పటికీ, ప్రత్యేకమైన సాధనం లేకపోయినప్పటికీ, 1930 ప్రాంతంలోనే ఆయన అందరి దృష్టిని ఆకర్షించారు. ఆయన చిత్తశుద్ధి, కార్యదీక్ష సహకార్యకర్తలపై చెరగని ముద్ర వేశాయి.

ఆయన విద్యా దశ ముఖ్యంగా కాశీ విద్యాపీఠంలో ఆయన ప్రాచీన సంస్కృతిపట్ల ప్రదర్శించిన ఆసక్తి ఆయన స్వరూపస్వభావాలను తీర్చిదిద్దినట్లు చెప్పాలి, కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ఆయనకు గ్రామీణ రాజకీయాలతో పరిచయం ఏర్పడింది.

లౌకిక వ్యవహారాలలో అతికేవల సమాజంలో ఆయన అవిర్భవించారు. సాధారణ కుటుంబానికి చెందిన వ్యక్తి వుండే మంచి లక్షణాన్ని ఆయన కన్నులు చిటికెలోడు విద్యలకు, పరిచయాలకు ఆయన తన గుణగణాలను పెంపొందించుకున్నారు.

నిజాయితీ, సమస్యాగ్రహణకు అవసరమైన ఎంత అవగాహన పరిణతి ఆయనలో వున్నప్పుడు చూడగలిగాము. ఆ రోజులలో కేవలం అయన హిందీ బాగా మాట్లాడేవారు కాని, ఇంగ్లీషు మాత్రం అంత బాగుండేదికాదు, ఆయన ఇంగ్లీషు పుస్తకాలు శ్రద్ధగా చదివేవారు. ఇంగ్లీషు పుస్తకాలు ఆయన నెమ్మదిగా చదివేవారు. అంతే కాకుండా ఆయన ఉర్దూలో కూడా ఆయన ప్రావీణ్యత సంపాదించారు. ఇంగ్లీషు రచయితలు గ్రంథాలు చదువుతూ వస్తాళ, బెర్నార్డ్ షా, పైన్ రచనలు అంటే ఆయన చెవి కోసుకునేవారు.

ఆయనకు తత్వశాస్త్రం, ముఖ్యంగా భారతీయ తత్వశాస్త్రం అంటే ఎంతో ఆసక్తి, తత్వశాస్త్రం అంటే వేదాంతం మెదడుకు మేత అని మాత్రమే ఆయన వద్దేశ్యంకాదు, జీవిత మౌలిక సత్యాలను అవగాహనం చేసుకోవడానికి అదొక సాధనమని ఆయన వుద్దేశ్యం.

గాంధీజీ ప్రభావం

శ్రీ శాస్త్రి గారు కడుపుకట్టుకున్న జీవితం. అరోజులలో గాంధీజీ ప్రభావం పడినవారిలో చాలామంది తమ అగ్రగామి నాయకుడు అణుచుకొనడం అలవాటు చేసుకొనేవారు. ఆ అగ్రగామి అణుచుకోవడానికి శ్రీ శాస్త్రి తీవ్రంగా ప్రయత్నించి మొత్తంపై దాన్ని సాధించారని చేసి గ్రహించారు.

ఆయన లౌకికదని అంతకు పరిస్థితి నిత్రలు కొందరు భావించేవారు. ఈ విషయం ఆయనకు తెలిసి, చాలాబాధ పడేవారు. ఎందుకంటే లోకంలో చిత్తశుద్ధిపుండదని ఆయన భావన. పరిస్థితిలో ఆయన మిత్రుడు గుణాలు కలవాడు.

స్వాతంత్ర్యానంతరమే ఆయన బాగా కాలం దాటాక, స్వాతంత్ర్యం వచ్చేవరకే ఆయన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి. 1946 లో తాను మొట్టమొదటిసారిగా యు.పి. లో కాంగ్రెస్ మంత్రివర్గాన్ని ఏర్పరచినప్పుడు శ్రీ గోవిందవల్లభ పంత్ శ్రీ శాస్త్రి గురించి చాలామందిని అడిగి తెలుసుకున్నారు. వారందరూ ఆయనను గురించి మంచిగానే చెప్పారు. అతనికోసం వున్న ఇతర గుణాలతోపాటు నైతిక విలువలనే వారు ఎక్కువగా ప్రశంసించారు. ఆయన మంత్రి కావడానికి హెచ్చు శాలం పట్టారు. ఆయన అంతకు ఎదుగని కార్యకర్త. కష్టంతో ఉద్యోగులతో ఆయన చక్కగా వ్యవహరించేవారు. తన చిత్తశుద్ధి, శక్తిసామర్థ్యాలతో ఆయన వారిని ప్రభావితులను గావించారు. ఇతరులను విశ్వసించి, వారిలోని తక్కువగా చేయించుకోవడం ఆయనకు తెలుసు.

జవహర్‌లాల్ ఆయనకు చాలాకాలం నుండి ఎరుగుదల. ఉత్తమ, చిత్తశుద్ధి కలిగిన, పట్టుదలైన కాంగ్రెస్ కార్యకర్తగా మాత్రమే. అతనివారు ఆయనలో అఖిల భారత స్థాయిని అందుకోగల గుణగణాలు వున్నట్లు నెహ్రూ గ్రహించారు. కాంగ్రెస్ కార్యదర్శిగా శ్రీ శాస్త్రి తన బాధ్యతలను అప్పుడప్పుడే నిర్వహించారు.

చిన్న బాధ్యతలను నిర్వహించవలసి వచ్చినప్పుడు ఆయన ప్రదర్శించిన ఉత్తమ గుణగణాలు పెద్ద బాధ్యతలను, పెద్ద స్థాయిలో నిర్వహించవలసి వచ్చినప్పుడు మరింత స్పష్టంగా కనిపించాయి.

కేంద్ర మంత్రిగా ఆయన తన బాధ్యతను పంతొమ్మిదివందల అరవై ఒకటి నుండి రవాణా మంత్రిగా ఆయన తన బాధ్యతను నిర్వహించారు. ఆయన తన పదవిని ఎంతో గౌరవించారు. ఆయన పదవిని ఎంతో గౌరవించారు. ఆయన పదవిని ఎంతో గౌరవించారు. ఆయ

హైదరాబాద్‌లో మరొక కేంద్రపరిశ్రమ స్థాపన

"హిందుస్థాన్ కేబుల్స్ ఫ్యాక్టరీ"కి శ్రీ దామోదరం సంజీవయ్య శంకుస్థాపన

పబ్లిక్‌రంగం నిర్వహణ బాధ్యతలు గురుతరమైనట్టివని మంత్రి హెచ్చరిక

హైదరాబాద్, జనవరి 10 —

దేశ ఆర్థిక వ్యవస్థలో పరుగు భాగమై దేశ ప్రగతి సాధనలో ఒక ఉద్దేశ్యమైన పాత్రను నిర్వహించ వలసి వున్న ప్రభుత్వరంగంలోని పెట్టుబడులూ, మనవ శక్తుల పరిమితికి లోబడి తమపై వున్న ఈ గురుతరమైన బాధ్యతను రానున్న సంవత్సరాలలో పర్యవసించగల పరిణామాలలో తగినట్టి సందేహమూ లేకుండా కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అభిప్రాయపడ్డారు.

అక్కడకు పది మైళ్ళ దూరంలో వున్న కార్ఖానాలో హిందూస్థాన్ కేబుల్స్ అను పేరిట నెలకొల్పిన ప్యాక్టరీకి శంకుస్థాపన చేస్తూ శ్రీ సంజీవయ్య హిందూస్థాన్ కేబుల్స్‌కంపెనీ చేసిన కృషిని ప్రశంసించారు.

33 ఏళ్ళ క్రితం సాధారణమైన ఉత్పత్తి కార్యక్రమంతో ప్రారంభమైన హిందూస్థాన్ కేబుల్స్‌సంస్థ, దేశవ్యాప్తంలో అనేకభాగాలలో తీవ్రగతిలో విస్తరిస్తూ వచ్చిందని, ఈ విషయం తనకెంతో సంతృప్తి కలిగిస్తున్నదని అయన పేర్కొన్నారు.

హిందూస్థాన్ కేబుల్స్ సంస్థ మొత్తం పెట్టుబడి ఇంత వరకు రు. 5.65 కోట్లు అని, ఈ మొత్తంలో రు. 1.88 కోట్లకు సంస్థే తన స్వంత వనరుల నుంచే సమకూర్చుకుందని అయన వెల్లడించారు.

చతుర్థ ప్రణాళికలో ఈ సంస్థ పెట్టిన పెట్టుబడి కార్యక్రమం అదనపు రు. 16 కోట్లు పెట్టుబడి వ్యయాన్ని ప్రత్యక్షం అవుతుందని అయన పేర్కొన్నారు.

కమ్యూనికేషన్ కేబుల్స్ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ, భారత రేడియో పరిశ్రమ ఈ కేబుల్స్ పెట్రోలియం, పెట్రోలియం, కమ్యూనికేషన్స్ శాఖల వివిధ కార్యక్రమాలకు అవసరమని, ఒక్క ఎగుమతులో వున్న అనేక సంస్థలు దండాగ్నిని తీర్చగలవని తెలిపారు.

ఈ సందర్భంగా ఒక పరిశోధనా పత్రాన్ని కేబుల్స్ పరిశ్రమ నెలకొల్పనున్న అవసరం వున్నదని అయన సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ కె. కావు సూర్యనారాయణ, రెండు ఫ్యాక్టరీలకు కలిపి దాదాపు పదిమంది సభ్యులతో కూడిన పాలకవర్గానికి చైర్మన్‌గా వ్యవహరించిన శ్రీ పి. సుబ్బరామయ్య, డిప్యూటీ చైర్మన్ శ్రీ ఎన్. లక్ష్మీకరయ్య, చీఫ్ ఇంజనీర్ శ్రీ టి. ఎన్. అనంతశాస్త్రి, శ్రీ సంజీవయ్య ప్రభృతులు పాల్గొన్నారు.

ప్రత్యేకంగా ఆహూతులు, అతిథులు పదిమంది సమక్షంలో ఈ శంకుస్థాపనోత్సవం జరిగింది.

చెర్లపల్లిలోని ఫ్యాక్టరీ 1969 సంవత్సరంలో ఉత్పత్తి ప్రారంభించగలదని ఆశిస్తున్నారు. పాలిన్ ఎనిమిది కోట్ల కిలోమీటర్ల కేబుల్స్‌ను ఉత్పత్తిచేసే శక్తి ఈ ఫ్యాక్టరీకి గలదు.

లాల్ బహదూర్
(2 వ పేజీ తరువాయి)

విధి అని అనిపించుకోవాలని గాని, ఇతరులకంటె తెలివిగల వారిని పదిగుర్తించగా అవగాహన అయిన ప్రయత్నం చేశానుకాని ఒకవేళ నిష్ణాతుడు పూర్తిగా అర్థంచేసుకోలేకపోతే, అ విషయాన్ని అయినవి అని అంగీకరించేవాడు.

మనం ఒక్కొక్కప్పుడు త్వరపడి నిర్ణయాలు తప్పుతాము. ఒక్కొక్క విషయాన్ని గురించి బ్రతకంగల అనేకం నే ఆలోచించము. ఇలాంటివే తప్పు నిర్ణయాలకు మనం అంగీకరిస్తాము. కాని, శ్రీ శాస్త్రి అలా కాదు. ఒక పనిని కొరకరాని కొయ్యగా కనపడితే, దాన్ని ముక్కలుచేసి శీర్ణంచేసుకొనే దాకా అయన ప్రయత్నిస్తాడు. అ పని పూర్తి అయిన అ పని పట్ల తన నిర్ణయాన్ని ప్రకటిస్తాడు. ఒకసారి అయన ఒక నిర్ణయానికి వస్తే ఇక దాని మార్పుకు ఎవరికీ కాదు. కాని అ నిర్ణయానికి అయన తొందరపడి మార్గం రాదు.

తన దేశానికి శ్రీ శాస్త్రి ఏమి సాధించారో చెప్పనవసరంలేదు. నేను ప్రస్తుతన్నది దేశం అయినను గురించి నా అభిప్రాయం, తనకోటి రాజకీయ పక్షాల నుంచి అయినను వేరుపోని విశిష్టమైన మహావ్యక్తిగా అయనను చూసినట్లయితే గుణగణాలను మాత్రమే నేను పేర్కొన్నాను.

అయనతో కలసి పనిచేసిన వారికి, అయనను అర్థంచేసుకున్నవారికి అయనవల్ల అంతగా గౌరవం కలగడానికి అయనలోని ఈ గుణగణాలే కారణమని నా అభిప్రాయం.

నేను అయనను ఎన్నడు కలుసుకున్నా జాలా జాగ్రత్త, ఆలోచనతో వ్యవహరించేవాడిని. అయన అంటే నేను భయపడే వారిని కాదు. గౌరవించాను. అయన ప్రోత్సహించినంతగా మరెవ్వరూ ప్రోత్సహించారని కారణం చెప్పాలి అయన కన్నులో గమనిస్తాడని నేను ఎన్నడూ భయపడేవాడ. ఎదుటివారికి మర్యాదకన్నా అయనను మించినవారు లేరు. అందువల్ల మనం కూడా అయనకు హెచ్చు మర్యాదను, గౌరవాన్ని ఇవ్వాలన్న సంకల్పంతో నేను అయనవద్ద జాగ్రత్తగా వుండేవాడ.

అందువల్లనే, కిందటి పరిణామక్రమం జనవరి 11 వ తేదీన తెల్లవారు ఝామున నన్ను మాత్రమే కాదు అక్కడ ఉన్నవారందరిని అయన శోకసాగరంలో ముంచివేశారు. అది వ్యక్తిగతంగా నాకు తీరని నష్టం. ఇప్పటికీ నేను అదేవిధంగా భావిస్తాను.

ఇప్పుడు జరగబోయే పంచవర్షప్రణాళికలో రక్షణ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వవలసి వస్తుంది. ఈ రోజుల్లో ఆయుధాలు, యుద్ధ సామగ్రి ఉత్పత్తి ఎంతో ప్రధానమైనవి. ఇవి ఎంతో ఖరీదైనవి. ఇవి ఎంతో ఖరీదైనవి. ఇవి ఎంతో ఖరీద

అయూబ్ పాతపాటు

న్యూఢిల్లీ, జనవరి 9 — జమ్మూ కాశ్మీర్ వివాదం అనిశ్చితంగా వున్నంతకాలం ఇండియా, పాకిస్తాన్ మధ్య సంబంధాలు దిక్కులేక గురికాక అన్నదని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడు సోవియెట్ ప్రధాని కోసిగిన్‌తో సంయుక్త సందేశంలో పేర్కొన్నాడు.

తాష్కెంట్ ఒప్పందం ప్రకటనార్థిక్రోత్సవం సందర్భంలో ప్రధాని కోసిగిన్‌కు ఒక సందేశం పంపుతూ "తాష్కెంట్ ప్రకటనలో పేర్కొన్న సద్భావాన్ని పూర్తిగా అమలుజరపకపోవడం మాత్రం అసంతృప్తి కలిగిస్తున్నది" అని అయూబ్ చెప్పారు.

"తాష్కెంట్ సమావేశం జరిపిన సోవియెట్ యూనియన్, పాకిస్తాన్‌ల మధ్య అవగాహన పెంపొందించి పరస్పర సంబంధాలకు దారి తీసినది" అని అయన అన్నారు.

సమితి ప్రణాళికలో పేర్కొన్న మార్గాలకు పాకిస్తాన్ కట్టుబడి వుంటుంది, న్యాయం, గౌరవం ప్రాతిపదికగా అంతర్జాతీయ వివాదాలను శాంతియుత సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవడానికి పాకిస్తాన్ కృషి చేస్తుందని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ సందేశంలో పేర్కొన్నాడు.

దక్షిణ థాయిలాండ్‌లో వరదలు

41 మంది చనిపోయి ఉంటారని అంచనా

బాంగ్‌కాక్, జనవరి 13— దక్షిణ థాయిలాండ్ పరిసర మలేసియా భూభాగంలో వర్షాల వరదలవల్ల 41 మంది మరణించినట్లు ఇప్పటివరకు అందిన వివరాల వల్ల స్పష్టమవుతున్నది. థాయిలాండ్ ప్రభుత్వం 29 మంది మాత్రమే వరదలలో చనిపోయినట్లు ఇంతవరకు ప్రకటించారు. మలేసియాలో మరో 20 మందిమరణించి ఉంటారని కొన్ని వందల మంది అరణ్య బాధకు గురి అవుతున్నారని తెలుస్తున్నది.

ఒక బాలుని దగ్గర నుంచి మోసం చేసి ఇంగారు తుంగాన్ని అపహరించిన నేరానికి ఆ దాసు కడగండ్లలో ఒక రిక్షా పోలీసు కానిస్టేబిల్‌కు అరు మాసాల శిక్ష విధించబడింది.

తాష్కెంట్ ఒప్పందం

"ఖచ్చితంగా అమలుజరపడానికి ఇండియా దృఢసంకల్పం"

మాస్కో పత్రికాగోష్ఠిలో శ్రీ కేవల్‌సింగ్ ప్రకటన

పాకిస్తానతో సంబంధాల అభివృద్ధికి భారత ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేసినట్టు వివరణ

మాస్కో, జనవరి 9 —

"తాష్కెంట్ ప్రకటనలోని ప్రతిపదాన్ని చిత్తశుద్ధితో అమలు జరపడానికి ఇండియా దృఢసంకల్పంతో వున్నదని మాస్కోలోని భారతరాయబారి శ్రీ కేవల్‌సింగ్ నేడిక్కడ ప్రకటించారు.

తాష్కెంట్ ఒప్పందం ప్రకటన వార్షికోత్సవం సందర్భంలో ఒక పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ "మేము గత సిద్ధాంతించిన కృషి నడిపితే తాష్కెంటు ఒప్పందం ప్రాతిపదికగా పాకిస్తాన్‌తో సంబంధాలను మెరుగుపరచు కొనాలని మేము అభిలషించినట్లు ఎవరికైనా స్పష్టం కాగలదు" అని అన్నారు. తాష్కెంట్ ఒప్పందంకింద తన బాధ్యతలను నిర్వర్తించడంలో ఇండియా నిజమైనట్టు ఎవరైనా వెనుకగలిగితే అనుకున్నను తాను సంతోషంతో స్వీకరించగలనని అయన అన్నారు.

తాష్కెంట్ సద్భావానికి అనుగుణంగా కృషిచేయాలని ఇండియా దృఢసంకల్పంతో వున్నదని శ్రీ కేవల్‌సింగ్ ఉద్ఘాటించారు.

పాకిస్తాన్ నుంచి కూడా మరింత సహకారం అభించగలదని ఇండియా ఆశిస్తున్నదని, అలా జరిగిన పక్షంలో రెండు దేశాల ప్రజల సౌభాగ్యవంతమైన జీవితాన్ని గడపగలరని అయన అన్నారు.

ఇరుగు పొరుగు రాష్ట్రాలమధ్య శాంతియుత సహజీవనానికి అవసరమైన ప్రధానమైన సిద్ధాంతాలతో రూపొందించిన తాష్కెంట్ ఒప్పందం అత్యంత ప్రధానమైనదని శ్రీ కేవల్‌సింగ్ ఉద్ఘాటించారు.

శ్రీ కేవల్‌సింగ్ ఇంకా ఇలా అన్నారు: "పశ్చిమబంధాలు నెలకొల్పుకోగలమని, అన్ని వివాదాలను శాంతియుత మార్గాల ద్వారా పరిష్కరించుకోగలమని, ఇరు ప్రయోగానికి దిగబోమని రెండు ప్రభుత్వాల అధినేతలు తాష్కెంట్ ప్రకటనపై సంతకాలు చేశారు. తాష్కెంట్ ఒప్పందం ఇండియా, పాకిస్తాన్‌లలో కోట్లాది ప్రజలలో ఆశలను రేకెత్తించింది. రెండు దేశాల ప్రజల సహకారం. స్నేహం, వివిధ రంగాలలో సహకారంతోనే ఎదుగుదలకు సన్నాహాలు. కాని, దురదృష్టవశాత్తు రెండు దేశాల మధ్య ఇంకా సామరస్య సంబంధాలు నెలకొనలేదు. ఉపఖండపు ప్రయోజనాలకు భాగం ఏ అంశంపైన వరకు సహకరించుకోవడంలేదు."

తాష్కెంట్ ఒప్పందాన్ని అమలుజరపడంలో ఎదురు వివరాలైనా 69 కోట్ల ప్రజానీకం ఆశలను వమ్చేసినట్టు కాగలదని, ఆసియా పురోభివృద్ధి ఆటంకం కల్పించి వస్తేనని శ్రీ కేవల్‌సింగ్ చెప్పారు.

తాష్కెంట్ ఒప్పందం అమలుపై సోవియెట్ నాయకుల అభిప్రాయాలను గురించి ప్రశ్నించగా శ్రీ కేవల్‌సింగ్ ఇలా అన్నారు:

"నేను సోవియెట్ నాయకులతో జరిపిన చర్చలతో ఇండియా, పాకిస్తాన్‌లమధ్య స్నేహ సంబంధాలవల్ల వారిలో అత్యంత ఆసక్తి నాకు కలిగించింది. ఇండియా, పాకిస్తాన్ మధ్యలోని పురోభివృద్ధి, అప్రాంతంలో శాంతిసాధనకు తాష్కెంట్ ఒప్పందం తోడ్పడగలదన్న అభిప్రాయాన్ని సోవియెట్ నాయకులు వెలిబుచ్చారు."

ఇండియా, పాకిస్తాన్ నాయకుల మధ్య తాష్కెంట్‌లో సమావేశాన్ని ఏర్పాటుచేయడంతో సోవియెట్ ప్రభుత్వం, సోవియెట్ ప్రధాని విశ్వహించిన పాత్రను శ్రీ కేవల్‌సింగ్ కొనియాడారు.

ఇందిరా గాంధి ఉద్బోధన

(1వ పేజీ తరువాయి)

శాంతి సందేశాన్ని, దీని నహత్తర అశయాలను తిరిగి ప్రజల శీమకు అందిస్తాము.

"ఈ సందర్భంలో దేశం యావత్తు శాస్త్రిజీ పట్ల అంకితమైనప్పుడు, తాష్కెంట్ నుంచి శాంతి వార్త వస్తున్న కొద్దీ గంటలకే ఆ మహానాయకుడు దివంగతుడన్న వార్త ప్రపంచమంతా దిగ్భ్రాంతులను చేసింది.

లాలాలజపతిరాయ్, గాంధిజీ, జవహర్‌లాల్‌నెహ్రూల వలన ఉత్తేజితులైన శ్రీ శాస్త్రి తమజీవితాన్ని ప్రజలకోసం అంకితంచేశారు.

"శాస్త్రిజీ సామాన్య స్థితికి పుట్టి పెరిగారు. ఆయన జీవితం ప్రజాస్వామ్య సమాజపు ఉదయం అభివృద్ధి పంపన్నదనే, సంసారంలోని పేద ప్రజలతో వున్నవారిలో అభిరుచులన్న విజయాన్ని కలిగించేసింది. శాస్త్రిజీ తన గుణగణాలవల్ల, స్వయంకృషివల్ల ఉన్నత స్థాయికి చేరుకోగలిగారు. అయన పేదరికానికి, ప్రజల క్షేమాన్ను, దారి అశయం దృష్టిలో వుంచుకొన్నారు.

"సోవియెట్ మహానగరమైన తాష్కెంట్ శాస్త్రిజీ పేరుగా మారింది, అది సామరస్యానికి ప్రతీకగా రూపొందినది. గత సంవత్సరం సంతకాలు తాష్కెంట్ ఆశయాలు అనుగుణంగా లేవు. అయితే మన ఆశలను దూసి వర్తమానంలో ఇండియా, పాకిస్తాన్‌లమధ్య శత్రుత్వ చేయడానికి కృషి చేయాలి.

"మన స్వాతంత్ర్యోద్యమం అహింసా పద్ధతులతో అభివృద్ధిపడినది. మన దేశం ప్రశాంతమైనదిగా శాంతియుతమైనదని భావించి గాంధీజీ అహింసా పద్ధతులను ఎన్నుకున్నారని నా సందేహం. దారిద్ర్యం, నిరక్షరాస్యత వాటితో బృహత్తర సమస్యలను ఎదుర్కొంటున్న మన దేశానికి హింసాయుత చర్యలు ప్రయోజకారి కాగలవని అయన విశ్వసించి వుండవచ్చు.

"మానవజాతి మనుగడకు హింస పనికి రాదని అయన విశ్వసించారు. అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించి మన దృక్పథాన్ని స్వాతంత్ర్యానికి ముందు నిర్వహించాము"

"తాష్కెంట్ ఒప్పందం ప్రకటన వార్షికోత్సవం సందర్భంగా అంతర్జాతీయ రాజకీయ శాంతియుతంగా ఎదుర్కొంటుకోవలసిన మన విధానాన్ని పునర్నిర్ధారిస్తున్నాము,

"చరిత్రలో తిరగదోడ కూడదని ఎట్టి సంఘటనలు జరిగినా ఇండియా, పాకిస్తాన్ ప్రజల ప్రగతికి రెండు దేశాలమధ్య సహకారం అవసరం. మన రెండు దేశాల మధ్య ఎన్నో సామ్యాలు కలవు. మన ప్రజలకుమన మన జీవితాన్ని ప్రసాదించడమే మన లక్ష్యం.

"ఏదేనా, సమస్యలు మన రెండు దేశాలను బాధిస్తేనే, ప్రగతికి ఆటంకం కాగలవు, మమ్మల్నంగా పుంటేనే మన దేశాలు వల్లగలవు.

"ఏదేశాలు శాంతియుతంగా, స్నేహపూర్వక, విశ్వాసవాతావరణంలో పరిష్కరించుకోగలమని ఉభయదేశాలు చేసిన ప్రతిజ్ఞను తాష్కెంట్ ఒప్పందంద్వారా తెలిపింది.

"విశాలమైన శాస్త్రిజీకి శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఈ తరుణంలో తాష్కెంట్ ఒప్పందాన్ని పునరుద్ధరిస్తున్నాము."

ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తూ ఏర్పాటు కానున్న కలోడు ఫ్యాక్టరీకి ఈ నెల 14 వ తేదీన త్రివేంద్రంలో కేంద్రఆరోగ్యమంత్రి డాక్టర్ ఎ. లక్ష్మయ్యర్ శంకుస్థాపన చేస్తారు.

ప్రతి జిల్లాకు స్టేడియం నిర్మాణం

చతుర్థ ప్రణాళికలో సాధ్యపడగలదని శ్రీ ఎం. ఆర్. అప్పారావు వివరణ

విజయవాడ, జనవరి 9— చతుర్థ పంచవర్ష ప్రణాళికా కాలంలో అన్ని జిల్లాలలో ప్రతి జిల్లాకు ఒక స్టేడియం ఏర్పాటు చేయడం సాధ్యపడగలదని మధ్యపాన నిషేధం మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు నేడు అక్కడ పేర్కొన్నారు.

కృష్ణాజిల్లా స్పోర్ట్సు కౌన్సిల్ ఆధ్వర్యాన ఈ నెల 10వ తేదీ నుంచి ఇక్కడ జరుగబోయే జాతీయ సమితి డైరెక్టర్ జనరల్ అభిప్రాయ పడినారు.

ఆంధ్ర పోలీసు జనసమితి ప్రదర్శనోత్సవ సభకు మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహిస్తూ, కృష్ణా స్పోర్ట్సు కౌన్సిల్ ప్రతిజిల్లాకు ఆయిదువేల రూపాయలు కేటాయించడం జరిగిందని అయన తెలియచేశారు.

మనదేశంలో క్రీడాకారులు చాల శక్తివంతులున్నారని, ప్రపంచస్థాయి పతకాలు సాధించాలంటే 20 సంవత్సరాలు వయస్సు వచ్చేవరకు ప్రతి అర్హులకు ఆటలో శిక్షణ యివ్వాలని అయన అన్నారు.

హైదరాబాద్, గుంటూరు, విశాఖపట్నాలలో చెన్నైన్ మెడికల్ ఆటలకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని అక్కడ యువకులు శిక్షణ పొందుతున్నారని అయన పేర్కొన్నారు.

చెన్నైన్, హాకీ ఆటలలో మనదేశంలో నిష్ణాతులైన క్రీడాకారులున్నారని, వారు ప్రపంచ స్థాయిగెలిచేవారని అయనఅన్నారు.

క్రీడాకారులు అది ఒక వృత్తిగా స్వీకరించి, తగిన శిక్షణపొంది, దేశ ప్రతిష్ఠ గాంధాలని అయన కోరారు.

ప్రతి గ్రామంలోను ఆటస్థలాలు ఏర్పాటుచేయడం అవసరమని, మంత్రి అన్నారు.

జిల్లా స్పోర్ట్సు కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ జనార్దన్ ఏ జాన్‌సన్ జిల్లా కౌన్సిల్ కార్యకలాపాలను వివరించారు.

శ్రీమతి జాన్‌సన్ విశేషకు బహుమతి ప్రదానం చేశారు.

రెడ్ క్రాస్ జనరల్ సచివాలయం కూడా ప్రకటించారు, శ్రీమతి కొండేటి యశోదమ్మకు పసిపిల్ల రూపాయలు ప్రకటన బహుమతిగా వచ్చాయి.

"దేశానికి ఆర్థిక స్వేచ్ఛ ప్రధానం"

ప్రధాని ఇందిర వివరణ

ఆగ్రా, జనవరి 9— ఆర్థిక స్వాతంత్ర్యం లేనప్పుడు, రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థంలేదని, ఆర్థిక స్వాతంత్ర్యం సమకూర్చడమే తమ లక్ష్యమని ప్రధాని ఇందిరాగాంధి నేడిక్కడ వివరించారు.

మన ప్రణాళికలు దేశాన్ని ఎంతో ముందుకు తీసుకొని వెళ్ళాయని, అయితే మనకి విశాలదేశం కావడంవల్ల మనం సంకల్పించిన కార్యాలన్నింటిని సాగించి పాలించలేక పోయామని అమె అన్నారు.

ప్రస్తుతం వ్యవసాయానికి అధిక ప్రాముఖ్యాన్ని ఇస్తున్నామని, వ్యవసాయం, పరిశ్రమలు, రక్షణకృషి ఒకదానితో ఒకటి సంబంధంకలవని, వీటిలో దేనినిమరొకదాని నుంచి విడదీయలేమని అమె వివరించారు.

శ్రీమతి గాంధి ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ఆందోళనల ద్వారా హింసాయుత చర్యలలో పాల్గొనవలదని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ సభకు అధ్యక్షత వహించారు.

"గోవధ నిషేధం సమస్య:

ప్రభుత్వం సూచనకు గోరక్షణసమితితిరస్కృతి

ఉద్యమాన్ని కొనసాగించాలని నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 9—

గోవధ నిషేధం సమస్యను పరిశీలించడానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటుచేయనున్నట్టు ప్రభుత్వం చేసిన సూచనను సర్వదేశీయ గోరక్ష మహాభియాన సమితి నేడు తిరస్కరించింది.

సమితి ఒక తీర్మానంలో ప్రభుత్వ ప్రతిపాదన పట్ల అసంతృప్తిని ప్రకటిస్తూ, ఈ ప్రతిపాదన తమ కాళ్ళకు సీమాత్రం తీర్చలేదని వివరించింది.

ఇది "కేవలం కన్నీటిని తుడిచే విధంగా" వున్నదని అ తీర్మానంలో పేర్కొన్నారు.

పూరీ శంకరాచార్యతో తన సమావేశంపై స్వామీ పరమానంద సమర్పించిన నివేదికను విన్నమీదట సమితి తన ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని నిర్ణయించింది.

గోవధపై సంపూర్ణంగా నిషేధం విధించాలని తమ కోర్కెను ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించేవరకు నిరశన దీక్షను ఇతర రూపాలలో సత్యాగ్రహం కొనసాగనున్నదని తీర్మానంలో వివరించారు.

జగద్గురు శంకరాచార్యతో స్వామివరమానంద, స్వామి కరపాత్రజీ జరిపిన చర్చలపై వారి నివేదికను వివరించడానికి సమితి కార్యవర్గం తన అత్యవసర సమావేశాన్ని నేడిక్కడ ఏర్పాటుచేసింది.

ఇది ఇలావుండగా పూరీ శంకరాచార్య తన శారీరక పరిస్థితి గురించి ఆందోళన చెందకుండా, ఉద్యమాన్ని విస్తృతస్థాయిలో నడపాలని విజ్ఞప్తిచేశారు.

పూరీ నుంచి నేడు ఇక్కడకు తిరిగి వచ్చిన సమితి కార్యదర్శి శ్రీ ఏకాకామ్ మేకా ఈ విషయాన్ని వెల్లడించారు.

శంకరాచార్యజీకి ప్రేరణలించి నేటి 60 రోజులైంది.

కేంద్రప్రభుత్వం గోవధ నిషేధ సమస్యను పరిశీలించడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలనే నిర్ణయంలో మార్పులేదు.

ప్రధాని, హోం మంత్రి ప్రస్తుతం తాజాదారులో లేనందున కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇతర నిర్ణయమేదీ తీసుకోనే అవకాశంలేదు.

దేశమంతటా గోవధనుపేక్షిస్తూ కేంద్రం అర్థినెన్సు జారీ చేయాలనే విజ్ఞప్తిని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు తిరిగి తిరస్కరించారు.

ప్రభుత్వ బ్రహ్మచారికి ప్రధాని విజ్ఞప్తి

తిరుపతి (మైసూరు) జనవరి 9— శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారికి తన నిరశన దీక్షను విరమించవలసిందిగా ప్రధాని ఇందిరా గాంధి తిరిగి నేడు విజ్ఞప్తిచేశారు.

శ్రీమతి ఇందిరా గాంధి ఒక పత్రికా ప్రకటనలో జీవిస్తున్న శ్రీ బ్రహ్మచారి పరిస్థితి వల్ల ఆందోళన వెల్లడిస్తూ, ప్రభుత్వం వియమించనున్న సంఘం గోరక్ష సమితి సూచనలను పరిశీలించగలదని, తమ దీక్షను విరమించాలని విజ్ఞప్తిచేశారు.

దీక్ష విరమణకు పూరీ శంకరాచార్య నిరాకరణ

పూరి, జనవరి 10— నిరాహారదీక్ష విరమించవలసిందిగా ప్రధాని ఇందిరా గాంధి పంపిన సందేశం శంకరాచార్య చేసిన విజ్ఞప్తిని పూరీ శంకరాచార్య నేడు తిరస్కరించారు.

ద్వారకా శంకరాచార్యుడు, పూరీ పీఠాధిపతి టెలిగ్రాం పంపుతూ తాను, ప్రతిదత్త బ్రహ్మచారి తదితరులు కొనసాగిస్తున్న నిరాహారదీక్షను విరమించడం సాధ్యంకాదని మౌనం వహించవలసిందని కోరారు.

"మీ ప్రకటనవల్ల మా నిరాహారదీక్షను గాక హిందూధర్మానికి ముప్పువాటిల్లుతుంది" అని పూరీశంకరాచార్య తన టెలిగ్రాంలో వివరించారు.

నేటికి 52 రోజులుగా నిరశన దీక్ష సాగిస్తున్న పూరీ శంకరాచార్య బలహీనంగా వున్నారు.

వెంకటేశ్వర యూనివర్శిటీ స్నాతకోత్సవం : 21వ తేదీన

తిరుపతి, జనవరి 11— శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ పదవ స్నాతకోత్సవం 21వ తేదీన జరుగుతుంది. ఛాన్సలర్ శ్రీ వట్టం భాస్కరయ్య అధ్యక్షత వహిస్తారు. వైస్ చాన్సలర్ డాక్టర్ వి. వి. గిరి సంగ్రహ గ్రంథకర్త స్నాతకోత్సవం ఉపన్యాసం ఇస్తారు.

ఎన్నికల తర్వాత ఏర్పడే ప్రభుత్వాలు

పటిష్ఠంగా లేకపోతే పెక్కు ఒత్తిడులు ఏర్పడగలవని ప్రధాని హెచ్చరిక

హుబ్లి, జనవరి 10—

జనరల్ ఎన్నికల అనంతరం కేంద్రంలోను, రాష్ట్రాలలోను పటిష్ఠమైన సుస్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడాలని, బలహీనమైన ప్రభుత్వాలుంటే అలా ఒత్తిడులు ఏర్పడగలవని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ వివరించారు.

ఇక్కడ, ఇంకా మైసూరు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోను జరిగిన బహిరంగ సభలలో ప్రధాని ప్రసంగిస్తూ ఈ రోజులలో విదేశవిహారాన్ని సంపాదించడం అంత కంటుకు కష్టమవుతున్నదన్నారు.

ఈ కారణంగానే అన్ని రంగాలలోను, ముఖ్యంగా ఆహార రంగంలో విశేష అంత త్వరలో స్వయం పోషకత్వాన్ని సాధించవలసి వున్నదన్నారు.

ప్రధాని తమ ఉదయం హరిహర్ నుంచి హుబ్లికి కారులో వెళ్ళారు.

రణ చెన్నూరు, హావేరిలలో అమె బహిరంగ సభలలో ప్రసంగించారు.

మైసూరు రాష్ట్రంలో తమకు అభించిన స్వాగతానికి అమె సంతోషాన్ని వెలిబుచ్చారు.

ప్రధాని ఇందిర ప్రసంగించిన సభలలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరలింగప్ప కూడా ప్రసంగించారు.

రెడ్‌గార్డుల కిరాతకవ్యూహం

(1వ పేజీ తరువాయి)

తున్నది. ఒక్క నానకింగ్‌లో అరువేలమంది అత్మహత్య చేసుకుంటిరట.

షాంఘై పట్టణం చైనా అధ్యక్షులు లీషావ్ చీ ఇతర అధికారుల చేతులలో ఉన్నది. మావో వర్గానికి చెందిన నానకింగ్ రక్షణకు బాగు అతలమంది అత్యుత్తమైనారట.

పీకింగ్ మాజీ మేయర్‌పై రెడ్‌గార్డుల విచారణ

న్యూఢిల్లీ, జనవరి 10—పీకింగ్ మాజీ మేయర్ పెంగ్‌చెన్ ప్రస్తుతం గృహ నిర్బంధంలో వున్నారని రెడ్‌గార్డులు నిర్బంధనలు న్యాయస్థానంలో విచారణను ఎదుర్కొంటున్నారని తెలుస్తున్నది.

ఈ వార్త రెడ్‌గార్డులు విడులలో అంటించిన పోస్టర్లలో కలదు.

లీషావ్‌చీ నివాస గృహముందు ప్రదర్శనలు

పీకింగ్, జనవరి 10— చైనా ప్రభుత్వ అధినేత లీషావ్‌చీ నివాస గృహముంకు నేడు వెయ్యిమంది ప్రదర్శకులు గుమికూడారు.

దాదాపు గంటసేపు వీరు విస్తృత ప్రచారాస్త్రం కావాలని నినాదాలు చేసినట్లుగా రక్షణ దళాలవచ్చి వారిని చెదరిపోవలసి వచ్చిగా ఆదేశించారు.

కొచ్చిన్, జనవరి 10— చర్చి మాజీ మూసిన వారంలో ఇక్కడి రోటరీ క్లబ్బు ఆధ్వర్యాన నాటికల పోటీలను నిర్వహిస్తారు.

కేంద్రం ఉద్యోగులకు హెచ్చరిక

పనికిగైర్‌హాజరు అయ్యేవారిపై కఠిన చర్యలు గైకొనగలమని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 9—

కేంద్ర ప్రభుత్వం పనికి గైర్‌హాజరయ్యే తన ఉద్యోగులపై కఠినమైన క్రమశిక్షణచర్య గైకొనవున్నది.

హోం మంత్రిత్వ శాఖ అన్ని కేంద్ర మంత్రి వర్గాలకు, శాఖలకు పంపిన ఒక సర్క్యులర్‌లో ఇది సూచింపబడింది.

ప్రస్తుతం పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రోద్యోగులను, కేంద్రప్రభుత్వోద్యోగులను ఎలాంటి సంబంధం ఏర్పరచకుండా నివారించే నిమిత్తం ఈ సర్క్యులర్ ఉద్దేశించబడింది.

అనుమతిలేకుండా "సామూహికమైన సెలవు" పేరుతో పనికి గైర్ హాజరయ్యే ప్రభుత్వోద్యోగులు 1964 కేంద్ర సివిల్ సర్వీసుల (ప్రవర్తన) నిబంధనలో 7 (2) నిబంధనను అతిక్రమించినట్లు కాగలదని, అట్టివారిపై క్రమశిక్షణ చర్యగైకొనవచ్చునని హోం మంత్రిత్వశాఖ తెలియజేసింది.

ప్రజా శ్రేయస్సుదృష్ట్యా, నియమిత కాలాన్నిమించి పనిచేయవలసిన అవసరం కల ఉద్యోగులకు అలా ఓవర్‌టైమ్ పని చేయడానికి నిరాకరించడంకూడా క్రమశిక్షణకు విరుద్ధమైనట్టేనని పరిగణించబడుతుంది.

నెమ్మదిగా పనిచేయడం, హాజరై పనిచేయకపోవడం, పాక్షికంగా పనిచేయడం వంటి ఇతర సమస్యల నివారణలో ప్రభుత్వం కఠినమైన క్రమశిక్షణ చర్యలు అనుసరిస్తుంది.

బండ్లు, లేక అలాంటి ఏ ఇతర ఉద్యమంనైనా పాల్గొనే నిమిత్తం పని కి హాజరు కాని వారిపై కూడా ఇలాటి చర్యలే గైకొంటారు.

పనిచేయడానికి నిరాకరించడం కాని, పని నిలుపుదల చేయడం కాని, లేక నెమ్మదిగా చేయడం కాని సమ్మెగా పరిగణించబడడం జరుగుతుందని వే దిక్కడ వివరించారు.

1964 కేంద్ర సివిల్ సర్వీసుల (ప్రవర్తన) నిబంధనలో 7 (3) నిబంధనలో ఏ ప్రభుత్వోద్యోగి తన సర్వీసుకు సంబంధించిన విషయంలోనైనా సమ్మెకు పూనుకొనడం కాని, సమ్మెకు సహాయం చేయడంకాని చేయకూడదని నిర్దేశించబడింది.

కాబట్టి పెంపు హక్కుకాదని, అయితే ఆర్థికపరుల విచక్షణ ప్రకారం ఇస్తుంటుందని కూడా వివరించారు. అనుమతి లేకుండా కాజువల్ లీవు తీసుకొన్నవారు క్రమశిక్షణ చర్యకు బద్ధులవుతారు.

"నెహ్రూపై జనరల్ కౌల్ ఆరోపణ సత్యదూరం"

—శ్రీ ఎం. ఓ. మత్తయ్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 10—

షేక్ అబ్దుల్లాను 1953 వ సంవత్సరంలో అరెస్టు చేయడాన్ని గురించి లెఫ్టినెంట్ జనరల్ బి. ఎం. కౌల్ పేర్కొన్న సమాచారం పరమైనదని, అప్పటిలో జవహర్‌లాల్ నెహ్రూకు స్పెషల్ అసిస్టెంటుగా పనిచేసిన ఎం. ఓ. మత్తయ్ తెలిపారు.

త్వరలో విడుదలకుకున్న తన "విల్లో కాని గారా" అనే గ్రంథంలో నెహ్రూ తెలియకుండానే షేక్ అబ్దుల్లా అరెస్టు జరిగినదని కౌల్ పేర్కొన్నాడు.

శ్రీ మత్తయ్ నేడు యు. ఎస్. ఐ. ఐ. తరఫున మాట్లాడుతూ, షేక్ అబ్దుల్లా అరెస్టుకర్ధ ఢాకీ దారితీసిన పరిస్థితులను గురించి నెహ్రూ సహచరులతో మగ్గురికి మాత్రమే తెలుసన్నారు.

షేక్ అబ్దుల్లా అరెస్టుకావడానికిపూర్వం ఈ విషయంపై కాశ్మీరు, నెహ్రూ తదితరులతో చర్చించినట్లు ఇంకా తనవద్దనే వున్నదని నెహ్రూ మంత్రివర్గ సహచరులెవరూ ఎన్నడూ దానిని చూడలేదని అయన అన్నారు.

ప్రస్తుత సమావేశంలో ఈ అంశానికి ప్రాధాన్యమివ్వడం దేశానికి శ్రేయస్కరం కాదని అయన చెప్పారు.

19.8 లో బ్రిగేడియర్ కౌల్ కశ్మీర్‌లో గాని, ఇతర చోట్లగాని కాశ్మీరు వ్యవహారాలలో జోక్యంచుకొనే బాధ్యత అతనికి అప్పగించబడలేదని మత్తయ్ చెప్పారు.

పశ్చిమపాకిస్తాన్ కేంద్రమంత్రి ఖాన్ అబ్దుల్ వలీఖాన్ పాకిస్తాన్‌లో విచారణ నిమిత్తం ప్రవేశించే వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులను నిర్బంధించి వుంచినట్టు తెలుస్తున్నదని కరాచీ వార్త.

విమానాశ్రయాలపై కౌల్ ఆరోపణలు

1962 నాటి పోరాటం గురించి

న్యూఢిల్లీ, జనవరి 9— చైనాతో 1962లో జరిగిన పోరాటం గురించి జనరల్ కౌల్ కొన్ని వివరాలు ఒక గ్రంథంలో ప్రచురించారు. ఆ గ్రంథంలో [illegible] పేర్కొన్నట్టు వెల్లడి అయింది. ఆ గ్రంథంలో ఆయన ఇలా పేర్కొన్నారు:

రక్షణ మంత్రి మీనన్, అర్థిక మంత్రి మురార్జీ దేశాయ్ మధ్య ప్రస్తుత వివాదాలు తలెత్తిన సందర్భంలో [illegible] జనరల్ కౌల్ చెప్పారు.

రక్షణ మంత్రిత్వశాఖ చేసిన ముఖ్యమైన ప్రతిపాదనలను ఆర్థిక మంత్రిత్వశాఖ తిరస్కరించడంతో ఈ సమస్యలు మంత్రుల మధ్య వివాదం మరింత పెరిగింది.

"కనుక, ఆర్థిక మంత్రిత్వశాఖ, పైన్యం యుద్ధానికి సిద్ధంగా కాకుండా వుండి పోరాడంలో [illegible] వున్నది" అని ఆయన అన్నారు.

రక్షణ ఉత్పత్తి వ్యవస్థను పెంపొందించడంలో రైవిల్ ఫ్యాక్టరీని ఆధునీకరించేయడానికి కోటి మంజూరు కావాలని మీనన్ ప్రతిపాదించగా, ఆర్థిక కారణాలపై శ్రీ దేశాయ్ దానిని తిరస్కరించారు.

అంతకే 1962 నవంబర్ శ్రీ దేవన్ అదే కార్యక్రమం రెండుకోట్ల రూపాయల వివిధ మరిన ప్రతిపాదన కోసం, శ్రీ దేశాయ్ రెండు ప్రత్యామ్నాయాలను సూచించి పంపమన్నారు.

చివర రక్షణ సరంజామ ఉత్పత్తి చేయడంలో ప్రభుత్వ రంగంలో ప్రయోగాలు జరుగుతాయి. పరిశ్రమలు విదేశాలనుండి తెచ్చుకొనాలని పైన్యాధికారులు ఈ రెండు చర్యలను సూచించారని జనరల్ కౌల్ తెలిపారు.

పైన్యం కోరినట్టే ఈ రెండు విషయాలపై నెహ్రూ సంతృప్తి పర్చలేకపోయారని, తీసుకోవలేదని, ఈ విషయంలో పైన్యం చెప్పినవాటికి విరుద్ధంగా నెహ్రూ మీనన్‌తో వీటిని చర్చించారని (లేక ఆయనే నెహ్రూతో వీటిని చర్చించారో?) అని అడుగు వాక్యాలున్నాయి.

పైన్యం అడుగుతున్నట్టు చేయాలని అంతకు తగిన ఆధారాలు సంపాదించాలని తాను చేసిన అనేక ఆదేశాలను నెహ్రూ సందేహదృష్టితో చూడటమే మీనన్ కార్యదక్షత తాను నమ్మినట్టు అయన పేర్కొన్నాడు.

1962 నవంబర్‌లో ప్రెసిడెంట్ కెనెడీ ప్రత్యేక దూతగా ఇండియాకువచ్చిన చెస్టర్ బౌల్స్‌తో "చైనా 1962 నవంబర్‌కాని, ఈ కాలంలోకాని అమెరికా సహాయం కల్పించుకొనవన్నదని, దీనిని ఎదుర్కొనడానికి ఇండియా నిదేశ మిత్రులు మంచుగానే తగిన పథకాన్ని యోచించాలని తాను వివరించినట్లు జనరల్ కౌల్ తెలియజేశారు.

ఇండియాలో 1962-21 వ్యవస్థ తిరిగురించి వైమానిక నిపుణులతో చేసిన ప్రసంగం పైన్యాధికారులు పెక్కుసుంది పంపయం వెలువడ్డారని అయన చెప్పారు.

ఉదాహరణకు రక్షణోత్పత్తుల కంట్రోలర్ జనరల్ రిపోర్ట్ అధ్యక్షులు దయాశంకర్ [illegible] గురించి శ్రీ మీనన్ [illegible] విధం భారతీయ వైమానిక దళాలు [illegible] వల్ల, మొత్తం విమానాల్లో సగం విమానాలకు సమర్థంగా మరమ్మతులు జరుగుతుందని, అనేక సమస్యలతోపాటు [illegible] జనరల్ కౌల్ తెలియచేశారు.

అంతకుముందు శ్రీ పి. కే. అర్మోగమ్ శంకర్‌తో తాను అత్యవసర సోదాలో మాట్లాడుతున్నానని అన్నారని కౌల్ వివరించారు.

పార్లమెంటు పోటీచేసే సంత్ అభిలాషి అభ్యర్థులు

అమృతసర్, జనవరి 10— పార్లమెంటు స్థానాలకు [illegible] ఎన్నికలకు సంత్ అభిలాషి అభ్యర్థులు [illegible] ప్రకటించారు.

పార్లమెంటు స్థానాలకు పోటీ చేసేవారి పేర్లు: శ్రీ రాజేందర్ సింగ్ కాలియా, శ్రీ హర్నామ్ సింగ్ దిల్లీవా

"దేశ క్షేమాన్ని కోరి కాంగ్రెసుకు విజయాన్ని కట్టబెట్టండి"

తిరుపతిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి విజ్ఞప్తి

ప్రస్తుత పరిస్థితులలో దేశ పరిపాలనా బాధ్యతను వహించగల రాజకీయ పక్షం మరొకటి లేదని మంత్రి శ్రీ బి. గోపాల్ గురువారాత్రి హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

తిరుపతి, జనవరి 10 — తిరుపతి విధాన సభనియోజకవర్గం కాంగ్రెసు ఎన్నికల ప్రచారం కడదేర్పుగా మొన్న సాయంత్రం ఇక్కడ జరిగింది. సభకు పురపాలక సంఘం మాజీ చైర్మన్ శ్రీ పి. మునిరెడ్డి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి ఉపన్యసిస్తూ ఇలా అన్నారు: "ఎన్నికలు కమీషనరాయి, అన్ని పార్టీలు రంగంలోకి దిగాయి. కాంగ్రెసు పార్టీగురించి, ప్రతిపక్షాలను గురించి ప్రతిపక్ష పార్టీలవారు తమ్మివారం చేస్తున్నారు. ప్రాణత్యాగం చేస్తుంటే లేదు. కాంగ్రెసు పార్టీ ఒక్కటే అట్టి కంట్రోల్ వుంది. రాష్ట్రంలో పస్థిరప్రభుత్వం నెలకొల్పగలిగేది కాంగ్రెసు పార్టీకే ఓట్లు వేయండి,

తిరుపతి నియోజకవర్గ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ గురువారెడ్డిని గెలిపించవలసినదిగా అయన విజ్ఞప్తి చేశారు.

కర్నూలు

కర్నూలు, జనవరి 10— కర్నూలు శాసనసభా నియోజకవర్గానికి ఇండిపెండెంటు అభ్యర్థిగా శ్రీ ఆర్. వంశీధర్ పోటీచేయనున్నారు.

కర్నూలు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు కొనసాగిస్తున్నారు.

అనంతపురం

అనంతపురం, జనవరి 10—రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న ఇక్కడికి వచ్చి కొన్ని గంటలు గడిపి వుండి జిల్లాలోని వివిధ ఆయకట్టులతో సంతోషాలు జరిపారు. ముఖ్యంగా అనంతపురం నియోజకవర్గంలో శ్రీ తరిమెల నాగిరెడ్డి, పింగళి నియోజకవర్గంలో అభ్యర్థి పార్టీ తరపున పోటీచేస్తున్న శ్రీ కె. రామస్వామిరెడ్డి, బుక్కరాయ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పి.సి. జనార్దనరెడ్డికి కాంగ్రెసు అభ్యర్థులు కర్నూలు నియోజకవర్గానికి కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి సంతోషాలు జరిపారని తెలుస్తున్నది.

ఎన్నికలకు సన్నాహాలు

సభలు గదారులో కాంగ్రెస్ ప్రచారాలు

తిరుమలరావు, పట్టాభిరామారావు, సుబ్బరాజు, రామస్వామి ప్రభృతుల పర్యటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అంబాజీపేట, జనవరి 10— కొత్తపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్న టి.వి.ఎస్ శ్రీ మంతెన వెంకట సూర్యనారాయణరాజు ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ మొగలికంటి తిరుమలరావు అధ్యక్షత వహించారు. కాబోయే కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ కంతుమూరి సూర్యనారాయణ స్వాగతం చెప్పగా, శ్రీ తిరుమలరావు ప్రసంగిస్తూ నినత రాజకీయ పార్టీల దృక్పథాలను వివరించి, కాంగ్రెసుపార్టీ విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయవలసి వున్నదనీ, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించి దేశాన్ని సమర్థంగా నడిపించగల సత్తా కాంగ్రెసుకు మాత్రమే వున్నదనీ అన్నారు. కాబోయే కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ మంతెన వెంకట సూర్యనారాయణరాజు, శ్రీ మండెపూడి రామకృష్ణారావు, శ్రీ మండెపూడి వెంకటరావు, శ్రీ మండెపూడి విశ్వనాథం, శ్రీ మండెపూడి లింగరాజు, శ్రీ కనుమూరి వత్సవాయలు, శ్రీ వేమకూరి గోపకవిరావు, కమ్మూరి వెంకటాచలం గ్రామీణప్రాంత కార్యక్రమం ప్రచారం గావించి సందర్భానుసారం ఓటర్లకు కాంగ్రెసుపార్టీకి విజయం చేకూర్చవలసిన అవసరాన్ని ప్రబోధిస్తున్నారు. అభ్యర్థి వైనాల జేశారావు విశ్రాంతి లేకుండా పనిచేస్తున్నారు.

కొత్తపేట

కొత్తపేట, శ్రీ మంతెన వెంకట సూర్యనారాయణ రాజు జనవరి 26వ తేదీన మొన్న కాంగ్రెసు అభ్యర్థి రేపాక బ్రహ్మానందరెడ్డి, శ్రీ పామర్తి వెంకటరావు, గడ్డం సుబ్బారెడ్డి, శ్రీ అవసరాల రామకృష్ణరావు, మండా వీరాస్వామి, శ్రీ మల్లిగ రామలింగం, శ్రీ కాకర్ల రామకృష్ణ, శ్రీ కాకర్ల సత్యనారాయణ, శ్రీ కాకర్ల వెంకటేశ్వరరావు

గురుకులం పద్ధతిలో నటులకు శిక్షణ

హైదరాబాద్‌లో శివాజీగణేశన్ సూచన

హైదరాబాద్, జనవరి 9— నాటకోద్యమం పరిపక్వం కావడానికి తక్కువ కలిగించే ప్రధాన పాత్రధారులన్నా "గురుకులం" పద్ధతిన నటనలో శిక్షణగిరిపే సంస్థలే ఎక్కువ ప్రయోగపడతాయని ప్రఖ్యాత నటుడు శ్రీ శివాజీగణేశన్ తెలియచేశారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ నాటకంలో శిక్షణ పొందే విద్యార్థి గురువుతో పూర్వభావంతో కూడిన అవినాభావ సంబంధం నిరంతరం వుండాలన్నారు. ఏదో డిగ్రీ పొందడానికి కాకుండా శ్రద్ధగా అంకితభావంతో గురువు దగ్గర సుశ్రూషచేసి నేర్చుకొన్న విద్యకే ఎక్కువ సార్థకత వుంటుందన్నారు.

"నిరుపేద ప్రాంతంవల్ల నాటకాలకు పోషణ తగ్గింది. పోషణ లేకపోవడం మూలాన మంచి నాటకాలు అడేవాళ్ళు కూడా వస్తగిలుతున్నారు. ఈ రోజు ఉన్నత స్థాయిని నిలబెట్టుకున్న నాటకాలు ఒక్క బెంగాల్‌లో ఇంకా వేస్తూనే వున్నారన్నారు ఆయన.

గురుకులంలో నటన నేర్చుకొని తాను పైకి వచ్చారన్నారు ఆయన నాటకాల గురుకులం నుంచి శిక్షణ పొంది సినిమాలలో ప్రవేశించినవారి జాబితా ఇవ్వగా తానేనేమో అన్నారు శ్రీ శివాజీ.

నాటకాల స్థానాని తగ్గిపోతోంది అని, ఎవరయినా అడిగితే, ఇదమిద్దంగా ఎవరికో ఎవరూ చెప్పలేరు. మంచి నాటకాలను పోషించే ఉత్సాహం ప్రజలలోనే తగ్గాలి లేదా ప్రజలే నాటకసంస్థలకు జీవం పోయాలి.

ఈ ఉత్సాహం పరిపూర్ణంగా ఇప్పటికీ కాకపోయినా, కొంతకాలానికయినా ప్రజలలో స్వయం సిద్ధంగానే జరుగుతుంది. అంతేకాని తగుపుపమ్మాయిలు ఎవరో ఇద్దరు, ముగ్గురు నాటక కళను ఉద్ధరిస్తామంటూ బయలుదేరితే అభిలషణీయం కాదు శ్రీ శివాజీగణేశన్ అన్నారు.

శ్రీ శివాజీగణేశన్ ఈ తరహా మాటలను ఢిల్లీలో పటించిన చలనచిత్ర నటులు అపారమయిన పేరుప్రఖ్యాతులు సంపాదించుకున్నా, నాటకాలను ఆదుకునే పనిపెట్టలేదు.

శివాజీ ఉత్తమ తమిళ నాటకాలను మూడింటి ప్రదర్శనను కాశీనాథిలో ఆయన్ స్వయంగా ఏర్పాటుచేశారు. ప్రదర్శన విజయవంతంగా జరిగింది.

శ్రీ గణేశన్ తన 14 వ ఏట చిత్రనటి శివాజీ పాత్ర ధరించి అమోఘమయిన ప్రతిభను నిరూపించారు, అనాటి నుంచి అతనికి "శివాజీ" అన్నది నిరుపాంకితమయింది.

నటన నుంచి తాను విరమించేలోగా తప్పకుండా మళ్ళీ శివాజీ పాత్ర ధరించి హైదరాబాద్‌లో నటనం చేయాలని తన చిరకాల వాంఛ అని శ్రీ గణేశన్ అన్నారు.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు శివాజీ కి, ఆయన బృందానికి బేగంపేటలోని తన నివాసంలో విందు ఏర్పాటు చేశారు.

శ్రీ హుక్కి పాటి మధుసూదనరావు, శ్రీ అమర్తి సుబ్బారావు, శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్, తదితరులు వింతుకుమారయ్యతో.

ఈ రోజు ఉదయం శ్రీ పాతధి స్టూడియోలో శ్రీ శివాజీకి అల్పాహార విందు ఏర్పాటు అయింది.

శ్రీయుతులు అక్కినేని నాగేశ్వరరావు, హుక్కిపాటి మధుసూదనరావు, అమర్తి సుబ్బారావు, జి. వి. ప్రసాదరావు, తమ్మారెడ్డి, అంజనేయులు, జమున, విజయనిర్మల శివాజీకి పుష్పమాలలు వేశారు.

శ్రీ పాతధి స్టూడియోలో వివిధ భాగాలను శ్రీ శివాజీ సందర్శించారు.

దీక్షను విరమించాలని పూరీ శంకరాచార్యకు విందా విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 10— ఒక కమిటీని నియమించి దాని కి అప్పగించడం, ఈ కమిటీ నివేదించే అంశాలలో గోహత్యపై నిషేధాన్ని విధించడం అన్న అంశాలపై ప్రభుత్వం మాత్రపాయంగా అంగీకరించినందున కమిటీ కోసం ప్రభుత్వం మాత్రపాయంగా అంగీకరించినందున కమిటీ కోసం మంత్రి శ్రీ గుజారీలాల్ నందా విజ్ఞప్తి ఇక్కడ అన్నారు.

హైదర్ కల్లు పంపకంపుకు అవకాశం ఏర్పడినదని, ఈ ప్రాతిపదిక ఆధారంగా పూరీ శంకరాచార్య తమ నిరశన దీక్ష విరమించవచ్చునని అంటూ, దీక్షను విరమించవలసిందిగా జగద్గురువు శ్రీ నందా విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్‌లో గాలిపటాలు ఎగర వేయడంపై నిషేధం

హైదరాబాద్, జనవరి 10—రోడ్లు, బహిరంగ స్థలాలలో గాలిపటాలు ఎగర వేయడాన్ని హైదరాబాద్ సిటీ పోలీసులు నిషేధించారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించే వారిపై నిబంధన ప్రకారం తగు చర్య తీసుకొన బడుతుందని పేర్కొన బడింది.

గాలిపటాలకై వీధుల వెంట పిల్లలు పరుగెత్తి ప్రమాదాలు తెచ్చుకొనే పరిస్థితులను నివారించడానికై పోలీసులతో పౌరులు సహకరించవలసిందిగా స్థానిక ప్రకటనలో పౌరులను విజ్ఞప్తి చేశారు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor : Narla Venkaiah Rao.



స్త్రీల హాకీ పోటీలో జాతీయ ఛాంపియన్‌షిప్ మైసూర్ మహిళల కైవసం

గ్వాలియర్, జనవరి 10—

స్త్రీల జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ మైసూరు మహిళల కైవసమైనది

మహారాష్ట్ర జట్టును మైసూర్ బృందం రావు, ఎస్. కోటలింగం, రెండు వందల మీటర్లు: కె. శ్రీనివాసరావు ఏ. నోబుల్. ఓడించింది. స్కోరు. 1.0.

లాంగ్ జంపర్ ఇవ్వడానికి కాస్త సేపు నాలుగు వందల మీటర్లు: కె. శ్రీనివాసరావు, కె. కాశీర్డ్. హైజంప్: ఏ. అంజనేయులు మూడు మైసూర్ కెప్టెన్ అల్వి టోతో తమ గోలను సంపాదించారు.

రంజీ ట్రోఫీ: బొంబాయి గెలుపు

జామ్‌నగర్, జనవరి 10— రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో మూడవ రోజు - ఆదివారం రోజు అయిన నేడు బొంబాయి జట్టు 195 పరుగులతో పోటీపడుతూ ఓడించింది.

ఇంచ్ సమయానికి 45 నిమిషాలకు మూడు 174 పరుగులకు పోటీపడి జట్టులోని వారందరూ ఔటయ్యారు.

కృష్ణా జిల్లా అటల పోటీలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 10— కృష్ణాజిల్లా స్కౌట్స్ కౌన్సిల్ ఆధ్వర్యాన నిర్వహించిన జిల్లా అటల పోటీలలో తమ దిగువ వారు ప్రథమ, ద్వితీయ శ్రేణిలో గెలుపొందారు.

శ్రీ ఎ. కృష్ణంరాజు 22 పాయింట్లతో ఇండివిడ్యుయల్ ఛాంపియన్‌షిప్ సంపాదించారు.

శ్రీ కె. శ్రీనివాసరావు బాలుర తరపున, ఏం చంద్రశేఖరరావు బాలికల తరపున ఇండివిడ్యుయల్ ఛాంపియన్ షిప్పులను పొందారు.

ప్రథమ, ద్వితీయ శ్రేణిలో గెలుపొందిన వారు: వంద మీటర్లు: ఏ. హెచ్. కోటేశ్వరరావు, యం. బుల్స్వామి. రెండు వందల మీటర్లు: ఏ. హెచ్. కోటేశ్వరరావు, అబ్దుల్ గఫార్, వజ్రాల వందల మీటర్లు: ఏ. హెచ్. కోటేశ్వరరావు. అబ్దుల్ గఫార్. హైజంప్: కృష్ణంరాజు, వి. పాండురంగారావు. బ్రాడ్ జంప్: ఏ. హెచ్. కోటేశ్వరరావు, యం. జె. జె. రెడ్డి, షాట్‌పుట్: ఎ. కృష్ణంరాజు, యం. బుల్స్వామి. జావెలిన్: ఎ. కృష్ణంరాజు, అబ్దుల్ గఫార్. డిస్కస్: యన్. ఏ. సత్యనారాయణ, ఎ. కృష్ణంరాజు. ట్రిపుల్ జంప్: జె. జే. రెడ్డి, ఎ. కృష్ణంరాజు.

4×100 మీ. రిలే: విజయవాడ, బందరు, విజయవాడ, గేమ్సు: బ్లాక్ స్టాలు: కరాటే: కంకిపాడు, బాడ్మింటన్: వందిగాను, వాలీబాల్: కంకిపాడు, కోకో: మైలవరం టేబుల్ టెన్నిస్ (డబుల్స్) విజేతలు.

గేమ్సు: జిల్లాపాలు: ఫుట్‌బాల్: విజయవాడ వాలీబాల్: విజయవాడ కబడ్డీ: బందరు, కోకో: బందరు, బ్యాడ్మింటన్ (అబ్బాయిలు) విజయవాడ. టెన్నిస్: విజయవాడ

శ్రీ: టెన్నిస్: మూడవ స్థానం కోకో: బందరు బాక్సింగ్: కంకిపాడు, బ్యాడ్మింటన్: కంకిపాడు ఫుట్‌బాల్: విజయవాడ. కబడ్డీ: విజయవాడ. కోకో: విజయవాడ,

తిరువూరులో చెదుగుడు, బ్యాడ్మింటన్ పోటీలు

తిరువూరు, జనవరి 10—ఈ నెల 26 వ తేదీ నుంచి కృష్ణాజిల్లా తిరువూరులో కృష్ణా గుంటూరు, పశ్చిమగోదావరి, ఖమ్మం జిల్లాల స్థాయిలో చెదుగుడు, బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తారు. ఎంట్రీ రు 18 వ తేదీ వరకు స్వీకరిస్తారు. క్రీడాకారులకు ఉచిత వసతి సౌకర్యం కలిగిస్తారు, వివరాలకు "పెద్ద తిరి, పోర్ట్స్ యూనియన్ తిరువూరు, కృష్ణా జిల్లా" ద్వారా తెలుసుకోవచ్చు.

నెల్లూరులో విద్యా కమిషన్ సవేదిక విషయమై గోష్ఠి

నెల్లూరు, జనవరి 10—నెల్లూరు జిల్లా పరిషత్తు, మునిసిపల్ సెకండరీ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఇక్కడి వి.ఆర్. హైస్కూలులో మొన్న కొఠారి కమిషన్ నివేదిక సమస్యపై గోష్ఠి జరిగినది. శ్రీ సి. రామస్వామిరావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. కరసింహారెడ్డి ఇక్కడి హైదరాబాద్‌లో జరిగిన సదస్సు సారాంశాలను వివరించారు.

ఆంధ్ర వర్సిటీ ఉపాధ్యాయ పరిషత్ ఏర్పాటుచేసిన పరీక్ష కమిటీవారు కూడా ఉన్నారు. అంతకుముందు రోజు మంచి కమిషన్ నివేదిక చర్చించి చేసిన తీర్మానాలు పరిషత్ అధ్యక్షులు శ్రీ డి. వెంకట్రామయ్య వివరించారు. ప్రభుత్వం సైనిక నివేదికలను రూపొందించడానికి శ్రీ సి. టి. కృష్ణారావు, శ్రీ పి. తుంగారావుతో కమిటీని ఏర్పాటుచేశారు.

ఆలిండియా భారత సాధు సమాజ్ కార్యదర్శి స్వామి ఆనంద జనవరి 10న విశాఖపట్నం శారదా పీఠంలో ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం కలుసుకుని వినోదన నిషేధాన్ని కాశ్మీరంలో పొందుపరచబడిన మూడవ అనుబంధాన్ని కోరారు.

ధరవరలు

విజయవాడ, జనవరి 10—

బియ్యం ధరలు

సంబర్లు (కిచిడి) 100 కిలోగ్రా	77.02
అక్కుళ్ళు కొత్తవి	84.32

ధాన్యం ధరలు

అక్కుళ్ళు 75 కిలోగ్రా కొత్తవి	31.13
సంబర్లు (కిచిడి) కొత్తవి	37.13

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	350.00
పాతవి	400.00
పాలకొల్లులో కొత్తవి	320.00
పాతవి	330.00
అమలాపురంలో కొత్తవి	300.00
పాతవి	370.00

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	352.00
,, 10 గ్రాములు	3.55

అపరాలు

కందులు 100 కిలోగ్రా.	79.00
మినుములు	145.00
పెసలు	112.00
వేరుశనగ నూనె	420.30
వేరుశనగ కాయ	139.18
వేరుశనగ పప్పు	206.25

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, జనవరి 10—

వేరుశనగ నూనె	4 5.00
వేరుశనగ పిండి	47.50
వేరుశనగ పప్పు	170.00
ఆముదం నూనె	855.00

పారిస్‌లో బంగారం ధర పెరగడల

స్వల్పవ్యవధిలో రెండు టన్నుల చేతులు మారిన స్థితి

పారిస్, జనవరి 10— పారిస్ బంగారం మార్కెట్‌లో గత రెండు రోజులుగా నిలకడగా ధరలు పెరిగి వచ్చాయి. వ్యాపారస్తులు బంగారాన్ని అంతా కొనడానికి ధరలు పెంచేశారు.

పారిస్ మార్కెట్‌లో బంగారం ధర కిలోకు 6650 ఫ్రాంకులు వుండేది గత శుక్రవారం నుంచి ధర 15 ఫ్రాంకులు హెచ్చింది. పదిహేను ప్రాంకుల పెరుగుదల నిల్లింగుకు స్థిరమైనది. రెండు టన్నుల బంగారం చేతులు మారింది.

40 వేల ఫ్రాంకుల బంగారు నగలు కూడా చేతులు మారాయి. ఈ నగల ధర 50, 40 ఫ్రాంకులైంది. (దాదాపు నల్లని స్థిరంగా)

ఈ నెల 22, 23 తేదీలలో లండన్‌లో జరిగే అంతర్జాతీయ ద్రవ్యనిధి డైరెక్టర్ల సమావేశంలో బంగారం ధర పెరగడం వలన ప్రపంచ ప్రభుత్వం కోరగలదని గత వారం ప్రపంచ ఆర్థికమంత్రి ప్రకటించినప్పటి నుంచి బంగారం కొనుగోలు వ్యామోహం ఎక్కువ పెరిగింది.

బంగారం కొనుగోలు వ్యవహారంలో బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్ జాతీయకరణ ఎట్టి లోటు కలిగించుకోలేదని బంగారం వ్యాపారస్తులు తెలుపుతున్నారు.

అన్నాదురైతో కార్మికనాయకుని పోటీ

మద్రాస్, జనవరి 10 — దక్షిణ మద్రాస్ నుంచి లోకసభకు కార్మిక నాయకుడు శ్రీ కె. గురుమూర్తి కమిటీకి కాంగ్రెస్ కమిటీ పోటీ పెడుతున్నది.

ఈ నియోజకవర్గం నుంచి ద్రవిడ మున్నేత్ర కడగం నాయకుడు శ్రీ అన్నాదురై పోటీ చేస్తున్నారు.

కేరళ ఎన్. జి. ఓ. లు సమ్మె కొనసాగించవలసిన నిర్ణయం

చవకకు సూచకు తిరస్కృతి

త్రివేంద్రం, జనవరి 10 — సమ్మె కొనసాగిస్తున్న ఎన్. జి. ఓ. లు తమ సమ్మెను విరమించే పక్షంలో, వారికి కరవుభత్యం శాస్త్రీయంగా హెచ్చించే సమస్యను పరిశీలించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించగలదని హోం మంత్రి శ్రీ రామన్ పిళ్ళ సూచించారు.

అయితే ఈ ప్రతిపాదనను ఎన్. జి. ఓ. యూనియన్ తిరస్కరిస్తూ తమ సమ్మె కొనసాగగలదని వివరించింది.

ఎన్. జి. ఓ. లు కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా తమకు వేతనాలు చెల్లించాలని, తమలో గొంతెత్తి తీసుకొచ్చిన ప్రతిపాదనలు చర్చించి పరిష్కరించాలని కోరుతున్నారు.

కేరళ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కూడా అధ్యక్షత వహిస్తూ శ్రీ రామన్ పిళ్ళ సూచన చేశారు. ఎన్. జి. ఓ. లకు సంబంధించిన కనీస సమస్యను పరిష్కరించే సమస్యను పరిశీలించగలమని ఆయన చెప్పారు.

దీనిపై ప్రతిపక్షాలకు చెందిన పార్లమెంటు సభ్యులు రామన్ ప్రకటన అసంతృప్తికరంగా, అస్పష్టంగా కనబడుతూ సమావేశం నుంచి వాకౌట్ చేశారు.

'ప్రత్యక్ష చర్య ఆయుధం కావాలి'

కార్మికులకు, ఉద్యోగులకు కృష్ణమీనన్ హితవు

యమునానగర్, జనవరి 10 — పనిచేయడాన్ని తిరస్కరించే హక్కు కార్మికులకు, ఉద్యోగులకు వున్నదని, వారికి గల ఈ ప్రాథమిక హక్కును ఏ ప్రభుత్వమూ కాదనలేదని, అయితే అప్పటికీ కార్మికులు ప్రత్యక్ష చర్యకు పూనుకోవలసిన ముహూర్తం మిగతా అన్ని మార్గాలను అయిపోయిన తరువాత చూడడం మంచిదని శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఇక్కడ చెప్పారు.

ఇటీవల భారత ఇంజినీరింగ్ మూడవశ్రేణి ఉద్యోగుల సంఘం సంఘటనకు ప్రారంభోత్సవం చేస్తూ, శ్రీ మీనన్ రేడియో పరిశ్రమలో ప్రభుత్వోద్యోగులలోను, తదితర ఉద్యోగులలోను నెలకొనివున్న అసంతృప్తి గురించి వివరించారు.

ఉద్యోగుల సంఖ్యదృష్ట్యా ధరల భత్యాన్ని పెంచినప్పటికీ, ధరలు పెరగడం వలన ఆ లాభం ఉద్యోగులకు పరిహరించబడిందని ఆయన వివరించారు.

కాశ్మీరు సమస్య కనీసం సహకారాలను అపేక్షించడం ప్రమాదకరమని ఫ్రెడ్ యూనియన్‌కు ఆయన హెచ్చరించారు.

కాశ్మీర్ రాష్ట్రానికి పాలన ప్రవేశపెట్టాలంటు

జక్షీ ఘులాం మహమ్మద్ సూచన

న్యూఢిల్లీ, జనవరి 10.-జమ్మూ-కాశ్మీర్‌లో ఎన్నికలు వేర్పడగానే, న్యాయ పద్ధతులు జరగడానికి అనువైన పరిస్థితులను సృష్టించడం అవసరమని తెలపడానికి వచ్చే బుధవారంనాడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దినం జరపాలని నిర్ణయించినట్లు శ్రీ జక్షీ ఘులాం మహమ్మద్ నేడు విలేకరులకు చెప్పారు.

పత్రికా గోష్ఠిలో ఆయన ప్రసంగిస్తూ నిరసన దినం జరపాలని జాతీయ మహాసభ, ప్రజాసోషలిస్టు పార్టీ, జనసంఘం ఏకపక్షంగా ప్రకటించాయని, రాష్ట్రపతి పాలనను సాధించడానికి ప్రభుత్వోద్యోగులలోను, తదితర ఉద్యోగులలోను నెలకొనివున్న అసంతృప్తి గురించి వివరించారు.

జపాన్‌లో ఎనిమిది మంది పర్వతారోహకులకు ప్రమాదం

టోకియో, జనవరి 10— పశ్చిమ జపాన్‌లోని పర్వతాలు ఆల్పిన్‌లోని ఎనిమిది మంది పర్వతారోహకులు పెద్ద మంచుతుఫాను కారణంగా కొట్టుకొని పోయారని ఒక వార్త అందింది. టోగురా పర్వతం మీద మంచులో మరో పర్వతారోహకుల బృందం కూడ కన్పించడంలేదు.

సైనికులకు పరిశ్రమలలో శిక్షణ సౌకర్యాలు

పథకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 10 — సైనికులు తమ ఉద్యోగాలనుంచి విడుదలయిన తర్వాత పౌర జీవితంలో స్థిరపడడానికి మార్గాన్ని సుకరం చేసే దృష్టితో వారికి పారిశ్రామిక రంగంలో శిక్షణ నివ్వడానికి ఉద్దేశించిన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

[illegible] సైనికులు ఉద్యోగ [illegible] మంచి [illegible] అందు [illegible] కేంద్ర [illegible] పారిశ్రామిక సంస్థ [illegible] శిక్షణ [illegible]

రెండు నెలల [illegible] శిక్షణ [illegible]

[illegible] పథకాలు [illegible] మొదలు మూడేళ్ళపాటు [illegible] అవుతాయి.

సిమెంట్ కార్పొరేషన్ ఉత్పత్తి లక్ష్యం

హెచ్చింపాలని ప్రణాళికల సంఘం సూచన

న్యూఢిల్లీ, జనవరి 10 — దేశంలో ప్రణాళికలో పది లక్షల టన్నుల సిమెంటును ఉత్పత్తి చేసే కార్యక్రమాన్ని అవసరమైనట్లయితే అదనంగా చేపట్టవలసినదిగా సిమెంట్ కార్పొరేషన్‌కు ప్రణాళిక సంఘం సూచించింది.

ఈ కాలానికి ఈ కార్పొరేషన్ 1 రోజు దశ 18 లక్షల టన్నుల కోటాకు అదనంగా ఈ పని లక్ష్యం టన్నులు చేస్తుందనినది.

శ్రీ ఆలోక మెహతా అధ్యక్షతన నిన్న జరిగిన ప్రణాళిక సంఘ సమావేశంలో ఈ సూచన చేయబడింది.

1970-71 సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యం 230 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తి కృష్ణా, సిమెంటు కార్పొరేషన్ ఉత్పత్తి శక్తిని పెంచడం అవసరమని భావించబడినది.

రుద్రసాగర్ పెట్రోల్ బావిలో మంటలు

పూర్తిగా ఆదుపులోకి వచ్చినట్లు అధికార ప్రకటన

గౌహతి, జనవరి 10. ఎగువ అస్సాంలోని రుద్రసాగర్‌లో నాల్గవ నెంబరు బావిలో అగ్నిజ్వాలలను "నిర్జీవ పరచడం" ప్రకటించడం అదుపులోకి తెచ్చినట్లు నేటి కాలి అధికార కార్యాలయం ప్రకటించారు.

ఈ మంటలను అదుపులోకి తీసుకొనిన సందర్భంలో 25 ఫైర్ ఇంజనులతో దాదాపు 140 మంది కృషిచేశారు.

ఈ కార్యక్రమం పెట్రోల్, సహజ వాయువుల కమిషన్ సోషియోర్ కలకత్తా నోగి పర్యవేక్షణలోనే జరిగింది.

పర్వ మార్చి ఒకటవ తేదీనుంచి ఇసాన్ ఎయిర్ లైన్సు సంస్థవారు టోక్యో మాస్కోలమధ్య ప్రతి రోజు విమానం నడిపేటట్టు నిర్వహించనున్నారు.

బొంబాయిలో టెలివిజన్ ఏర్పాటుకు సన్నాహాలు

న్యూఢిల్లీ, జనవరి 10— బొంబాయిలో టెలివిజన్‌ను ఈ సంవత్సరాంతంలోగా ఏర్పాటు చేయడానికి తర్కణ గైకొనబడుతున్నట్లు అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ బొంబాయిలో టి. వి. స్టూడియోలను నిర్మిస్తున్నది. ఇతర సన్నాహాలు కూడా జరుగుతున్నవి.

కలకత్తా, మద్రాసులలో నేడు టెలివిజన్ ఏర్పాటుకు యత్నాలు జరుగుతున్నవి.

పూర్తి కార్యక్రమ ప్రసారదత్త బ్రహ్మచారి ప్రణాళిక కాపాడే నిమిత్తం కేంద్రం అత్యుత్సాహంగెను ప్రభుత్వాన్ని రద్దు చేయాలని ఎన్. ఎస్. పి. నాయకుడు [illegible] సంగ్ జన్మదినానికి నివాళి చేసినట్టు [illegible] వార్త

సద్భావ నియోజకవర్గపు ఓటరు మహాశయులకు; మీ పవిత్రమైన ఓటు కాంగ్రెసు అభ్యర్థి ఎస్. బి. నిజాంసాహెబ్ గారికే వేసి, వేయించి గెలిపించ ప్రార్థన

కే. సి. ఛారిటీస్ ఫండ్ - బరంపురం

(ఒరిస్సా ప్రభుత్వముచే అనుమతించబడినది)

31-12-67న జరిగిన డ్రా వివరములు

ఫస్టు ప్రయిజు : రూ 1,50,000 లు: శ్రీ జైకృష్ణదాస్ ఒడగన్, పూరి జిల్లా, (ఒరిస్సా)

సెకండు ప్రయిజు : రూ 40,000 లు: B. A. రవిశంకర్ కాదూరు. (S. I.)

థర్డు ప్రయిజు : రూ 15,000 లు: రాజ్యలక్ష్మి - మద్రాస్.

నాల్గవ ప్రయిజు : రూ 5,000 లు: నూర్ హుస్సేన్- పూరి W.B.

అయిదవ ప్రయిజు : రూ 2,000 లు: ప్యారేలాల్ గుప్త-కాన్పూర్.

టిక్కెట్టుకొకటి రూ 1,000 లు చొప్పున 14 ప్రయిజులు ఇచ్చియున్నారు. అందు ఆంధ్రలో ఒబ్బు కృష్ణవేణి W/o శంకరయ్య, నర్సరావుపేట, గుంటూరు జిల్లా వారికి ఒక ప్రయిజు వచ్చియున్నది. మరియు రు 500 లు చొప్పున 15 ప్రయిజులు ఇచ్చియున్నారు. అందు ఆంధ్రలో ఒక ప్రయిజు A. మద్రహ్మణ్యం అదారి, నెల్లూరు జిల్లా వారికి వచ్చియున్నది.

పూర్తి లిస్టు ఈ జనవరి నెలాఖరున రాగలదు

NEXT DRAW - APRIL 1967

: పూర్తి వివరములకు :

పూళ్ళ వెంకటేశ్వర్రావు,
చీఫ్ డిస్ట్రిబ్యూటరు
ప్రొ॥ దయాల్ ఆండ్ కో.,
పవరుపేట — ఏలూరు - 1, పశ్చిమగోదావరి జిల్లా. (A. P.)



తువ్వాళ్లలో ఒక కొత్త ఆకర్షణ!

ఆకర్షణీయమగు డిజైనులు నేయబడిన, వెల్వెట్‌వలె మెత్తగా ఉండే తువ్వాళ్లు! రకరకముల అందమైన తువ్వాళ్లు!

సూపర్ వాడ్‌టెక్స్ జాక్కర్డ్ తువ్వాళ్లు

బోంబే డైయింగ్

తయారీదారులు: మెసర్స్ కిషన్‌చంద్ చెల్లారాం (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
3/4, గోకల్ స్ట్రీట్, బొంబాయి